ఆంధ్ర సేఫ్ కంపెనీ
(H.O.) విజయవాడ-1
బాంబే రోడ్ - విజయవాడ-2
మెయిన్ రోడ్ వీరాలు
ఇనుప సేఫ్ లైలు, తుప్పు పట్టకుండా
ఆఫీసు పత్రాలు, నగలు మొదలగునవి
ఈ సేఫ్ పంపర్వేరములు అనుభవికంతే
తక్కువగా చేసి యివ్వబడును.
ప్రో॥ నెం. 1441
2002
నేడే సంప్రదించండి

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

కే. వీరోగారి
ఆయుర్వేద
మహాభృంగరాజ
తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

శుక్రవారం 18-1-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

చక్కెరపై ఎక్సయిజ్ సుంకంటన్నుకు రు 3లు తగ్గించే అవకాశం

ఆయుర్వేద వస్తు గుణ దీపిక

హైదరాబాదు, జనవరి 17: ఆయుర్వేద వస్తు గుణదీపిక పరిశీలకసంఘం అధ్యక్షులు డా॥ ఎల్. ఎస్. చోప్రా, కార్యదర్శి డా॥ సి. వ్యాలక్ష్మీ, ఇంకా ఇతరసభ్యులు జనవరి 20 న రాజధానికి వస్తున్నారు.

21 న వారు ప్రభుత్వ ఆయుర్వేద ఫార్మసీ చూస్తారు.

గెయిట్ స్కెల్ స్థితి ప్రమాదకరం

లండన్, జనవరి 16: బ్రిటిష్ కార్మిక నాయకుడు శ్రీ గెయిట్ స్కెల్ ఆరోగ్యం బాగుండలేదని, ఆయనస్థితి ప్రమాదకరంగా వున్నదని ప్రకటన వెలువడింది.

లండన్‌లోని హామర్‌స్మిత్ ఆస్పత్రిలో శ్రీ గెయిట్ స్కెల్ ను కొంతకాలంక్రిందట చేర్చారు. ఆయన భార్య, కార్మికపక్షం అధ్యక్షుడు శ్రీ జార్జి బ్రౌన్‌లు ఆయనప్రక్కన వున్నారు.

వెల్లింగ్టన్, జనవరి 15: న్యూజిలాండ్ టెస్ట్ క్రికెట్ కెప్టెన్ శ్రీ జె. ఆర్. రీడ్ ఒక ఇన్నింగ్స్‌లో 15 సిక్సర్లు సాధించి క్రికెట్ ప్రపంచానికి కొత్త రికార్డు స్థాపించారు.

కేంద్రప్రభుత్వం ఆలోచన

న్యూ ఢిల్లీ, జనవరి 17

పంచదారమీద ప్రస్తుతం విధిస్తున్న ఎక్సైజు సుంకాన్ని అన్నుకు 3 రూపాయల చొప్పున తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

పంచదార పరిశ్రమను సమస్థితిలో వుంచడం నిమిత్తం ఈ ఆలోచన జరుగుతున్నట్లు తెలియవస్తున్నది.

పంచదార పరిశ్రమకు రావలసిన చెరకు చాలభాగం బెల్లము, పటికబెల్లము పరిశ్రమలకు మళ్లింపబడుతున్నదని ఈ పరిస్థితిని తగు పరిక్రియలతో సర్దుబాటు చేయని పక్షంలో మిల్లులను మూయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని పంచదారమిల్లులవారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్నారు.

చెరకురైతులు కోరుతున్నధరలను మిల్లులు చెల్లించలేకుండా వున్నాయి. ప్రభుత్వం రైతుల యోగక్షేమాలను రక్షించదలచుకున్నా అవని పరిశ్రమకు దెబ్బగా పరిణమించరాదని భావిస్తున్నది.

అయితే పంచదారమిల్లులు తగలాటాలు చేస్తున్నసంగతి గూడా ప్రభుత్వానికి తెలుసు. అందువల్ల ఇప్పుడు ఏమిమార్పులు జరిగినా అవి వ్యర్థమై నవిగానే వుండగలవని తెలుస్తున్నది. —వాషిన్.

మంత్రులస్థాయి మంతనాలు

రెండవరోజు సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 17: ఇవ్వాళ్ళ ఉదయం 11 గంటలకు తిరిగి భారత్ పాకిస్తాన్ మంత్రులస్థాయి సమావేశం ప్రారంభమైంది. పాకిస్తాన్ తరఫున శ్రీ భుట్టో, భారతదేశం తరఫున సర్దార్ స్వరణ్ సింగ్‌లు, వారివారి ప్రతినిధివర్గాలలో సభ్యులు ఈ మంతనాలలో పాల్గొన్నారు.

భారత విశ్వవిద్యాలయ ప్రచురణల ప్రదర్శనం

మద్రాసు, జనవరి 17: నేటి ఉదయం 10 గంటలకు బీచ్‌రోడ్డులోని ఉడ్‌లాండ్స్ హోటల్ డ్రైవ్-ఇన్ రెస్టారెంట్‌లో భారత విశ్వవిద్యాలయ ప్రచురణల ప్రదర్శనకి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ కె.ఎం. మున్షి విశ్వవిద్యాలయాలు దేశం అంతర్జాతీయ ప్రపంచంలోకి మూసే కిటికీ ఇటువంటి ప్రదర్శనలు విద్యాప్రపంచంలో సమైక్యతను సాధించటానికి సాయపడతాయని అన్నారు.

ప్రదర్శనంలో 15 విశ్వవిద్యాలయాలు పాల్గొన్నాయి అవి ఆంధ్ర, మద్రాసు, కేరళ, మైసూరు, కర్నాటక, బొంబాయి, పాట్నా, గుజరాత్, జాదవ్‌పూర్, నాగపూర్, రూర్కీ, సాగర్, అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయాలు, సర్దార్ వల్లభాయ్ విద్యాపీఠం. శ్రీమతి వాలీబాయ్ దామోదర్ ఠాకర్సే మహిళా విశ్వవిద్యాలయం.

ప్రదర్శనంలో మొత్తం 816 పుస్తకాలు ప్రదర్శింపబడ్డాయి ప్రదర్శనాన్ని దక్షిణ భారత పుస్తక పరిశ్రమ సంఘం ఏర్పాటు చేసింది.

ప్రారంభంలో సంఘాధ్యక్షుడు శ్రీ కె. గోవిందన్ శ్రీ మున్షీని సభికులకు పరిచయం చేశారు. శ్రీ సి. ఎస్. ఎస్. తాతాచారి వందన సమర్పణ కావించారు.

ప్రదర్శనం నేడు, రేపు (17, 18 తేదీల్లో) జరుగుతుంది.



కాశ్మీర్ సమస్యపై మంత్రుల స్థాయి చర్చలు జరపడానికి ఢిల్లీ వచ్చిన పాక్ పరిశ్రమలమంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టా ప్రధాని నెహ్రూను దర్శించారు.

కాశ్మీర్ సమస్యపట్ల ఆవేశ రహితమైన వైఖరి అవసరం

పాక్-భారత్ సంప్రతింపులు తదనుగుణంగా జరిగాలని సర్దార్ స్వరణ్ సింగ్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 17:— కాశ్మీర్ తత్సంబంధవిషయాలపై పాకిస్తాన్ - భారతదేశాల మధ్య మంత్రులస్థాయిసంప్రతింపులలో రెండవఘట్టం నిన్న నిక్కడ ప్రారంభమైంది. భారతప్రతినిధి వర్గం నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ పాక్ ప్రతినిధివర్గానికి స్వాగతంచెపుతూ, గత మాసం రావల్పిండి సంప్రతింపులవల్ల సాధించిన సద్భావాన్ని నిలబెట్టుకోవటమేకాక సమధికంచేసుకోటానికి ఇక్కడ ప్రయత్నం చేయాలన్నారు.

కాశ్మీర్‌సమస్య పందర్భంలో అచేల రహితమైన వైఖరి ఏర్పడేమార్గం చూసుకోవాలని, ఉభయదేశాలకూ గౌరవప్రదంగా వుండే న్యాయము. సమంజసమూ, శాంతియుతమూ అయిన పరిష్కారమార్గాన్ని కనుగొనటానికి కృషిచేయాలని అన్నారు.

పాక్ ప్రతినిధివర్గ నాయకుడు జుల్ఫికర్ అల్లీ భుట్టో, కాశ్మీర్ సమస్యకూ: తత్సంబంధ విషయాలకూ గౌరవప్రదమూ, సమంజసమూ అయిన పరిష్కారమార్గాన్ని కనుగొనేందుకు రావల్పిండిలో ప్రారంభమైన సంప్రతింపులను కొనసాగించేందుకే తాము వచ్చారనీ. కాశ్మీర్ సమస్యపరిష్కారమైపోతే ఇతర సమస్యలు పరిష్కారం కావటంలో పెద్ద చిక్కులేమీ వుండవని తమ విశ్వాసమనీ అన్నారు.

రాష్ట్రపతి భవనంలో జరిగిన ఈ తొలి సమావేశం ఉభయ నాయకుల ప్రసంగాలతో ముగిసింది, దరిమిలాను నాయకులు ఇద్దరూ [illegible] చర్చలు జరిగినవి. అంతర్జాతీయ స్థాయిలోనూ, అప్పుడప్పుడు ఉభయ ప్రభుత్వ నాయకులమధ్య చర్చలు జరిగినా ఈ సమస్య అవరిష్కృతంగానే వుండిపోయింది. మీరు మీ వాదాన్ని వివరించినతీరు నాకు నచ్చింది. మీ దృక్పథాన్ని అర్థం చేసుకొని గ్రహించటానికి నా శక్తికొద్దీ ప్రయత్నించాను. మనం కొంత దూరం పోగాము. ఈ సమస్యను వివిధ దృక్కోణాలనుంచీ చర్చించాము.

ఈ సంబంధమైన కొన్ని ఇతర సమస్యల గురించి కూడా మనం ఇష్టాయిష్టాలు కొంత చర్చించాము. ఈ కాశ్మీర్ సమస్యను మనం స్నేహపూర్వకంగా చర్చిస్తూ వున్నప్పటికీ ఉభయ ప్రభుత్వాలమధ్య ఇతర విషయాలుకూడా వున్నవనీ, వాటిని కూడా అప్పుడేగానీ, లేక ఉభయులకూ అనుకూలమైన మరొకప్పుడుగానీ చర్చించుకోవచ్చునని నూచించేందుకు నేను సూచిస్తాను. ఒక్కొక్కప్పుడు మనం ఇతరసమస్యలు అంత ముఖ్యమైనవి కావని అనుకోవచ్చు. అందుకు [illegible] కారణాలు వున్నాయి. అని చాలావరకూ [illegible] సంబంధించినవి. తర్వాత కాశ్మీర్ సమస్యపై రెండుదేశాలలోనూ [illegible] చర్చలు సాగిస్తారని తెలిసింది.

భారత ప్రభుత్వ ప్రతినిధి ఒకటి [illegible] రెండు సమావేశాలు జరగవచ్చునని అన్నారు.

సర్దార్ స్వరణ్ సింగ్ రాత్రి భుట్టో ప్రభృతులగౌరవార్థం విందుచేశారు. పాకిస్తాన్ ప్రతినిధివర్గంలో ఈ దిగువవారు వున్నారు. ఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషనర్ అగా హిలాలీ, కాశ్మీర్ వ్యవహారాల కార్యదర్శి ఎ. హెచ్. కురేషి, పశ్చిమ జర్మనీలో పాకిస్తాన్ రాయబారి ఎం. ఆయూబ్, రక్షణశాఖ కార్యదర్శి వజీర్ అహ్మద్, విదేశాంగ మంత్రిత్వశాఖలో డైరెక్టర్స్ జనరల్ అయిన అగాషాహీ, సోకిత్ పశ్చిమపాకిస్తాన్ జలవిద్యుత్ అభివృద్ధి మండలి చైర్మన్ గులామ్ జిలాని బ్రిగేడియర్ ఎస్. జి. ఎం. పీర్జాదా.

భారత ప్రతినిధివర్గంలోని వారు కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ. డి. గుహదేవయా. పాకిస్తాన్‌లో భారత్ హైకమిషనర్ జి. పార్థసారథి కాశ్మీర్ వ్యవహారాల కార్యదర్శి శంకర ప్రసాద్, విదేశాంగ మంత్రిత్వశాఖకు చెందిన బి. ఎల్. శర్మ, ఎస్. ఎన్. చోప్రా, పృథ్వీసింగ్, బ్రిగేడియర్ పాలిత్.

స్వరణ్ సింగ్ ప్రసంగం

సర్దార్ స్వరణ్ సింగ్ పాక్ ప్రతినిధివర్గానికి స్వాగతం చెబుతూ ఇట్లా అన్నారు: రావల్పిండిలో మన ప్రతినిధివర్గాల సమావేశాలలోగా మనం ఉభయులూ చాలాసార్లు ఇష్టాగోష్ఠిగా కలుసుకొని ప్రధానమైన ఈ కాశ్మీర్ సమస్యకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించి వున్నాము. మీ ప్రభుత్వమూ దేశమూ ఈ సమస్యకు ఎంతో ప్రాధాన్యత నిస్తున్నదనీ నేనూ కూడా దీనిని న్యాయంగా, సహేతుకంగా పరిష్కరించుకోవటానికి అంతప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టపరచటానికి నేను ప్రయత్నించాను. ఈ సమస్యపై వివిధ స్థాయిలలో ముఖ్యమైనవే. ఎందుచేతనంటే దేశాలలోని కోటాను కోట్ల ప్రజల సౌభవిష్యత్ సౌభాగ్యమూ ఆ సమస్యలు సంతృప్తికరంగా పరిష్కారం కావటం పై ఆధారపడి వున్నాయి. రెండుదేశాల ప్రజలమధ్య నిజమైన స్నేహసద్భావాలు పెంపొందటానికి ప్రతిబంధకంకాయే ఏ సమస్యగానీ పరిష్కారంకావటం వాంఛనీయం. అరిత్వా రెండుదేశాలమధ్య ఘర్షణ ప్రదమైన సహకారానికి ఒక ఆటంకం తీరిపోయిందనేభావం మనకు కలుగుతుంది. నేను ఈ విషయాన్ని చెబుతున్నది దీనొక వివాదాంశంగా చేయాలనికాదు. మనం ఈ సంగతిని చర్చించామనీ, ఇతరవిషయాలకుకూడా చర్చించవలసిందేనని స్థూలంగా అనుకొన్నామనీ నేను భావించినందువల్లనే. అయితే ఇదంతా ఎప్పుడు ఏస్థాయిలో, ఎట్లా చర్చించాలన్నది మనం తేల్చుకోవచ్చు.

కాశ్మీర్‌సమస్యా పరిష్కారాన్ని గురించి ఆలోచించినప్పుడు కొద్దిక్షణాలముందు నేను ప్రస్తావించిన లక్ష్యమే మన మనస్సులో మెదులుతుంది. అదేమిటంటే ఈ సమస్య సంతృప్తికరంగా, న్యాయంగా, సమంజసంగా పరిష్కారంకావటం మన స్నేహం అభివృద్ధి చెందటానికి ఒక ముఖ్యమైన ఆటంకం తొలగిపోతుందనే భావం. అది సబబైన భావమే. ఈ సందర్భంలో మీరు లోగడ వెలిబుచ్చిన మంచి మాటలు నాకు జ్ఞాపకం వున్నాయి. సాయంకాలం 5-55 గంటలకు ఇక్కడ [illegible]

70 అడుగుల లోతున పేలుడువల్ల ప్రమాదం

నరాజ్ సంఘటనపై మరికొన్ని వివరాలు: మొత్తం 48 మంది మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) భువనేశ్వర్, జనవరి 16:

కటక్‌కు దాదాపు 10 మైళ్ళ దూరంలో నరాజ్ వద్ద మహానదిపై కట్టుతున్న రైల్వేవంతెన వద్ద నిన్న సాయంకాలం జరిగిన పెద్ద పేలుడులో 48 మంది మరణించారనీ, దాదాపు నూరుమంది గాయపడ్డారని ప్రత్యక్షసాక్షికథనంబట్టి తెలుస్తున్నది.

నరాజ్ ఒక్కడకు 38 మైళ్ళ దూరంలో వుంది. నెర్సుండిమంచి నరాజ్‌కు రెండవ రైలుమార్గం నిర్మిస్తున్న సందర్భంలో పేలుడు సంభవించింది.

క్షతగాత్రులు 37 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు

పేలుడు ఎవరాల్ఫ ఇన్‌స్పెక్టర్ ప్రమాదస్థలికివెళ్లి దర్యాప్తు జరుపవలసిందిగా ఆదేశించబడినారు' 70 అడుగులఆడుగున బావి త్రవ్వకం జరుగుతుండగా పేలుడు సంభవించింది. ఆ సమయంలో 54 మంది అచ్చట పనిచేస్తున్నారు' వాయుమార్గాలు (సమాటక్ సిస్టమ్) పూర్తిగా చెడిపోయి వాయు బంధాలు (ఎయిర్‌బాక్స్) పేలిపోయినవని తెలుస్తున్నది. అంతటితో బావిలో వాతావరణం పూర్తిగా మారిపోయింది.. లోపలి వారిని ప్రెషర్ సాధనలతో పైకి తెచ్చారుకాని వారప్పటికే దాదాపు మృతిచెందివున్నారని ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. ఊపిరాడకపోవడం, వాతావరణంలో ఆకస్మికపు ఒత్తిడి వారి మరణానికి కారణాలని అనుకొంటున్నారు. కార్మికులు 54 మందిలోను 45 మందిని పైకితెచ్చారు. పేలుడు జరిగిన వెంటనే బావులోకి నీరు ప్రవాహంగా వెళ్ళువారంభించింది.

కార్మికులలదిరూ పంజాబీలు. వారిలో 18 మంది కవుర్దా సమీపనగల ఒక గ్రామానికి చెందినవారు. ప్రమాదానికి గురైన 54 మందిలో ఎవరైనా బ్రతికివున్నారా అన్నది యింకా నిర్ధారణకాలేదు.

బావిపైన ప్రక్కగా పనిచేస్తున్న చాలమంది కార్మికులు కూడా గాయపడ్డారు.

ప్రాణవాయువు సిలిండర్‌కు చిల్లిపడ్డందువల్ల పేలుడు సంభవించిందని ఇంతకుముందు వెలువడినవార్త నిజంకాదని తేలిపోయింది.

హిందూస్థాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీవారు కాంట్రాక్టు తీసుకొని ఈ నిర్మాణం సాగిస్తున్నారు.

రైల్వే చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం. ఆర్. రెడ్డి విలేఖరులతో ముచ్చటిస్తూ కంపెనీవారి అనుభవంలో ఇట్టి దుస్సంఘటన జరగడం ఇదే మొదటిసారి అని అన్నారు.

బ్రహ్మపుత్ర, గంగానదులపై ఇటువంటి నిర్మాణ కార్యక్రమాలను వాదిరివరకు నిర్వహించి వున్నారని తెలియజేశారు.

నరాజ్ వద్ద జరుగుతున్న నిర్మాణ కార్యక్రమాన్ని ఆయన వివరిస్తూ ఒక చెంప నీరు లోడుతూ వేరొకచెంప బ్రహ్మాండమైన నూతిగోతులు త్రవ్వబడుతున్నవన్నారు. లోపల త్రవ్వవలసినచోటు మరీగట్టి రాతిమయమైతే తగు జాగ్రత్తల నిమ్మట పేల్చడం జరుగుతున్నదన్నారు.

నిన్న మధ్యాహ్నం 2-30 గంటలకుబట్టి పేల్చును సాగించిన మీదట, ముందు ఒక ఇన్‌స్పెక్టర్ వెళ్ళి పరిశీలించి భద్రపత్రం యిచ్చారని, సాయంకాలం నాలుగు గంటలకు రాళ్ళుకూలితీయడంకోసం గోతుల లోపలకు వెళ్ళినవారు. సాయంకాలం 5-55 గంటలకు ఇక్కడ చేస్తారు. అప్పుడు లోపల 54 మంది పైన 25 మంది పనిచేస్తున్నారట. ప్రమాదంలో చిక్కుకొన్నవారిని పైకి తీసుకొని రావడానికి గంటసేపు పట్టింది. పైకిచచ్చినమీదట కార్మికులలో ఎవ్వరికీస్పృహతప్పలేదు.ముగ్గురుడాక్టర్లు వారికి వెంటనే ప్రథమ చికిత్స చేశారు.తరువాత అందరినీ కటక్ ఆస్పత్రికి చేర్చారు.

పేలుడు ఎంతటి తీవ్రమైనదంటే అడుగు మందపు కాంక్రీట్‌గోడ వరుసలు [illegible] చోట్ల బూడు అంగుళాలకు మించిన వరుసలు పడింది.

పోలీసు ఉన్నత అధికారులు ఈ పుదయమే ప్రమాదస్థలికివెళ్ళి దర్యాప్తు ప్రారంభించారు. విద్యుచ్ఛక్తిశాఖ ఇంజనీర్ శ్రీ తరుణచటర్జీ మెపాస్పత్రోకూడా అచ్చటకు వెళ్ళారు.

మన జవాన్లకు
అండగా
కొండవలె
నిలవండి

20 న రాజధానికి లెబనాన్ ప్రధాని

రెండురోజులు మకాం

'ఆంధ్రపత్రిక' ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 17: లెబనాన్ ప్రధాని శ్రీ రషీద్ కరామీ హైదరాబాదు జనవరి 20 న వస్తారు. రాజభవన్‌లో వుంటారు,

20 సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో పాల్గొంటారు రాత్రికి గవర్నర్‌లో భోజనంచేస్తారు.

21 న శ్రీకరామీ ఛార్మినార్, మక్కా మసీదు. సాలార్‌జంగ్ మ్యూజియముచూస్తారు.

ఆ మధ్యాహ్నం బెంగుళూరుకు బయలుదేరి పోతారు.

ఎక్స్‌ప్రెస్ ట్రక్కుతో ఢీ

అల్వాబాదు, జనవరి 17: హౌరా ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ నిన్న పీర్‌పూర్, ఉంఛిడి స్టేషన్ మధ్య విన్న లెవెల్ క్రాసింగ్ వద్ద ట్రక్కుతో ఢీకొని స్వల్పప్రమాదానికి గురిఅయింది.

వివేకానంద జయంతి

దేశమంతటా ఉత్సవాలు

కలకత్తా, జనవరి 17: దేశంలో నలుమూలలా స్వామివివేకానంద శతజయంతి ఉత్సవాలు ప్రారంభమైనాయి. బెంగాలులో శంఖధ్వనులతో, దీపారాధనలతో ఈ ఉత్సవాలను ప్రారంభంచేశారు.

బేలూరుమఠంలో స్వామిదేవాలయంలో మంగళహారతితో ఉత్సవం తెల్లవారు ఝామునే ఆరంభమయింది. [illegible] భక్తులు బేలూరు మఠానికి విచ్చేశారు. స్వామి నివసించిన మందిరంచుట్టూ ముకుళిత హస్తాలతో. భక్తివినమ్రతలతో భక్తులువరదీలంచేశారు.

దక్షిణేశ్వరంలో శ్రీ రామకృష్ణ మహామండల్‌వారు హోమాలు, పూజలు చేయించారు.

ఉత్తరకలకత్తాలో స్వామివివేకానందుని స్వగృహంతో గూడా ఉత్సవాలు జరుగుతున్నాయి.

ఎత్తరంజన్ రెవెన్యూలో వివేకానందుని శిలావిగ్రహమును స్థాపిస్తున్నారు. దానికి నేడు కలకత్తా మేయరు శ్రీ రాజేంద్రనాథ్ మజుందార్ శంకుస్థాపనచేశారు.

"స్వామి వివేకానంద"

న్యూఢిల్లీ, జనవరి 17: "స్వామి వివేకానంద" చలనచిత్రంపై ప్రదర్శన హక్కులను శ్రీ రామకృష్ణ సేవాసమితి సంపాదించుకున్నది. శతజయ్యుత్సవ సందర్భంలో ఢిల్లీ హైస్కూళ్లలో, కళాశాలల్లో ఉచితంగా ఈ చిత్రాన్ని ప్రదర్శించాలని ఉద్దేశించింది. వివేకానందుని జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

విశ్వవిద్యాలయాలు సంస్కృత పరీక్షలు

ప్రమాణాల స్థిరీకరణకు కేంద్ర విద్యామండలి సూచన

న్యూఢిల్లీ, జనవరి 17: దేశవ్యాప్తంగా విశ్వ విద్యాలయాలు నిర్వహిస్తున్న సంస్కృత పరీక్షలపట్ల ప్రమాణం ఒకేవిధంగా ఉంచేందుకు విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశం ఏర్పాటు చెయ్యవలసిందని విశ్వ విద్యాలయాల ధనసహాయ సంఘాన్ని కోరాలని కేంద్ర సంస్కృత విద్యా మండలి నిశ్చయించిందని తెలిసింది.

ఈమండలి గతవారంలో ఇక్కడ సమావేశమై, తాము ఆమోదించిన సంస్కృతవిద్యా పునర్వ్యవస్థీకరణ పథకాన్ని దృష్టిలో ఉంచుకుని పరీక్షలు నిర్వహించాలని అభిప్రాయపడింది. విద్యా ప్రమాణం ఒకేవిధంగా ఉంటే, ఆ యూనివర్శిటీ విద్యాలయాలు ఇచ్చే సంస్కృత డిగ్రీల విషయంలో విద్యార్థులమధ్య భేదభావాలుండవని ఒక ప్రకటనచేసే వీలుకలుగుతుంది.

ప్రస్తుతం దొరకకుండా ఉన్న సంస్కృత గ్రంథాలను ప్రచురించేనిమిత్తం విశ్వవిద్యాలయాలకు లభించజేస్తున్న [illegible] టికి 50 వంతుల సహాయాన్ని అఖిలభారత స్థాయిలో పనిచేసే ఇతరసంస్థలకుకూడా అందజెయ్యాలని మండలి నిశ్చయించింది.

సంప్రదాయ సంస్కృత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇచ్చే విషయంలో ప్రాంతీయసంఘాలు చేసిన సిఫార్సులను పరిశీలించి, 1962-53 లో విద్యార్థివేతనాలు ఇవ్వడంకోసం 20 మంది అభ్యర్థులను మండలి ఎన్నికచేసింది. ఆర్థిక శాఖతో సంప్రదించి, ఉపకార వేతనాలక్రింద నెల నెలా ఇచ్చే మొత్తాన్ని రు 150 లకు పెంచాలని అభిప్రాయపడింది.

ఈ ఉపకారవేతనాలకు అభ్యర్థులను ఎన్నుకొనడానికి ఇప్పుడున్న నాలుగు ప్రాంతీయ సంఘాలకు బదులుగా ఒకేసంఘం ఉంటే వీలుగా ఉంటుందని మండలి భావించింది.

గురుకులాలకు సంబంధించినంతవరకూ, విద్యాశాఖ ఉపకారవేతనాలసభ్యత్వాన్ని ఒకటి ఏర్పాటు చెయ్యాలని మండలి సూచించింది. ఈ సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయుల విద్యార్హతలు, జీతాలస్కేళ్లు ఒకేవిధంగా వుండటం నాంఛనీయమని కూడా భావించింది. ఈ సమస్యాన్ని పరిశీలించాలని విద్యాశాఖకు సిఫార్సు చేసింది.

ఎంతయినా మేము
మొగాళ్లం! మామూతిని ఉన్నది మీసం
వారెవా పెళ్లమ్మా... వారెవా జోరుమై...
అబ్బబ్బో...
మగవారి ప్రతాపం
తెలుసు! వారెవా
పుల్లయ్యా... వారెవా
జోరుమై...
కళాప్రపూర్ణ ఆర్టిస్టుల వారి
ఇరుగు పొరుగు
తప్పక చూడండి!
ఫ్రాన్సీ
Revathi

రష్యా తటస్థవైఖరిలో ఢిల్లీకి అనుకూలమైన మార్పు

తూర్పు జర్మనీ పార్టీ కాంగ్రెస్‌లో ప్రసంగాలపై అమెరికన్ నిపుణుల వ్యాఖ్య

న్యూయార్కు, జనవరి 17: సహజము, నిసర్గము అయిన పరిస్థితులను అనుసరించి భారతదేశంతో చైనా తాను పెట్టుకున్న సరిహద్దు తగాదాను పరిష్కారం చేసుకోవడం తగునని తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ వాల్టర్ ఉల్‌బ్రిక్ అన్న మాటలకు, జలవిభాగ ప్రదేశ సిద్ధాంతాన్ని అనుసరించి ఈ సమస్య పరిష్కారం కావలసి వుంటుంది అని అర్థం అయిన పక్షంలో భారత చైనా సరిహద్దు వివాదంలో బరోపా కమ్యూనిస్టు రాజ్యాలు తాటస్థ్యాన్ని భారత్‌కు అనుకూలంగా [illegible] తున్నట్లే భావించవలసి వుంటుందని అమెరికాలోని కమ్యూనిస్టు సిద్ధాంత పరిశీలన నిపుణులు అంటున్నారు

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు మహాసభలో శ్రీ ఉల్ బ్రిక్ట్ ఇచ్చిన ప్రసంగం ముందుగానే తయారైందని, దానిని రష్యా సరిచూచి ఆమోదించిందనికూడా వీరు అంటున్నారు. అంతేగాక ఈ ప్రసంగంలో భారత్-చైనా సరిహద్దు వివాదాన్నిగూర్చి వున్న అంశాలు ప్రస్తుతం రష్యా అనుసరిస్తున్న విధానానికి కొంతం ఎడముగా వున్నట్లుగూడా వీరు పేర్కొంటున్నారు.

శ్రీ కృశ్చేవ్, శ్రీ ఉల్‌బ్రిక్ట్‌లు ఈ సందర్భంలో చేసిన ప్రసంగాలపై ఇప్పుడు గట్టిగా పరిశీలన జరుగుతున్నది. న్యూయింగాలైనా-భారత సరిహద్దు వివాదంలో రష్యా అనుసరిస్తున్న తటస్థ వైఖరి ఏదున్నా మారిందేమో చూడ్డానికి ఈ పరిశీలన కొనసాగించబడుతున్నది.

తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో శ్రీ కృశ్చేవ్ ప్రసంగంలో ఈ సరిహద్దు వివాదాన్నిగూర్చిన ప్రసక్తి లేకపోయినా తూర్పు జర్మన్ కమ్యూనిస్టు నాయకుడు రష్యా ఆమోదాన్నిపొంది చేసిన ప్రసంగంలో ఆ ప్రసక్తి వుంది.

భారత్‌తో సరిహద్దువివాదం పెట్టుకున్నిముద్దాన్ని ప్రారంభం చేసేముందు చైనాఇతర కమ్యూనిస్టు రాజ్యాలతో సంప్రదించలేదని శ్రీ ఉల్ బ్రిక్ట్ ఈ ప్రసంగంలో వ్యక్తం చేశారు. అంతేగాక "సమస్య పరిష్కారానికి అనుగుణంగా వుండే విధంగా సరిహద్దులను పరిష్కారం తీసుకోదలచుకున్న పక్షంలో ఈ సమస్య పరిష్కార దృష్ట్యాయం అవుతుంది" గూడా ఆయన అన్నారు.

ఇప్పుడు శ్రీ ఉల్ బ్రిక్ట్ "సహజ పరిస్థితులు" అంటే ఏమి అనుకొని, ఆ మాటలను వాడారో అర్థం కావడంలేదు. జలవిభాగ సిద్ధాంతం ప్రకారం అని ఆయన అనుకుంటున్నది లేనిది తెలియడంలేదు.

చైనాతో భారతదేశం సరిహద్దులు అనాదిగా [illegible] వున్నాయి. ఈ హద్దులుగానే ఈ రెండు దేశాలమధ్యను సరిహద్దులుగా వుంటూవస్తాయి. ఈ విషయాన్ని భారతదేశం బహు ఒప్పందాల ద్వారా విస్పష్టంచేసివుంది.

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ పౌష మాస అష్టమి
1963 సం॥ జనవరి 18 శుక్రవారం
సూ॥ అష్టమి ప. 3-18; చిత్త ఉ 8-6; వర్జ్యం ప 2-21 ల 4-9 కు.
బా॥ నవమి జనవరి 19 శనివారం
సూ॥ నవమి సా. 5-35; స్వాతి ప. 10-53 వర్జ్యం సా 5 3 ల 6-49 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల్ వెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృతు సం॥ పౌష మా అష్టమి
శుక్రవారం

వివేకానంద

స్వామీ వివేకానంద శత జయంతి దేశం అంతటా ఇప్పుడు జరుగుతోంది. నిజం చెప్పాలంటే, ఇది ఐదు రోజులు ఆలస్యంగా ప్రారంభమైంది. స్వామి వివేకానందులు 1863 జనవరి 12-న జన్మించారు. ఆ జన్మించిన దినం భారతచరిత్రలో అతిమహత్తరమైనది; అది భారత విజ్ఞాన పునరుజ్జీవనానికి నాంది. పూజ్య భగవత్పాదులైన శంకరుల అనంతరం అంటి మేధావి, అంతటి వేదాంత బోధనాతాత్పర్య నిపుణుడు మరొకరు జన్మించలేదు. భగవత్పాదులకు గౌడపాద గోవిందభగవత్పాదుల వలె, స్వామి వివేకానందులకు రామకృష్ణ పరమహంస ప్రత్యక్ష గురువుగా ఉపలభ్యమైనారు. వారితో భారత వేదాంత ప్రపంచం కొత్త రూపం దాల్చింది; నవహిందూతత్వ ప్రచారం ప్రారంభమై దిగ్దిగంతాలలో మారుమ్రోగింది. పాశ్చాత్య ప్రపంచంలో కూడా హైందవ వేదాంతతత్వంలో జీవన వైఖరిపట్ల ఆసక్తి ప్రబలడానికి ఈ ఇద్దరి కృషే కారణం. ఈ విషయాన్ని ఇప్పుడు భారతదేశం మనసా స్మరించి, వారు దిద్దిన మార్గాలలో జీవితాన్ని నడుపుకోగల్గితే ధన్యం అవుతుంది.

ఇప్పుడు దేశమంతటా ఏర్పడిన క్లిష్టపరిస్థితిలోకూడా వివేకానందునిదివ్యబోధనలుమార్గదర్శకాలు కాగలవనడంలో ఆశ్చర్యంలేదు. తమ గ్రంథాలలో వారు భారతదేశంపై ఇతరులు జరిపిన దాడులను గురించి ప్రస్తావించి, అవి ఎట్లా వ్యర్థమైనవో నిరూపించారు. అందుకు భారతదేశంయొక్క ఆత్మబలం కారణంగా వారు నిరూపించారు; ఇది ఇతరులకులేని విషయమని ప్రబోధించారు. అందువల్లనే, ఎన్ని అవాంతరపరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చినా, భారతదేశం తిరిగి తలఎత్తి నిల్వగల్గిందన్నారు. అంతేగాక సర్వప్రపంచానికి సత్యజీవన మార్గోపదేష్టకాగలశక్తి ఒక్క పవిత్రభారతావనికే వున్నదని ఆ మహాశయుడు స్పష్టం చేశారు. అది కలకాదు, నిజం అని రుజువు చేయవలసిన బాధ్యత నేటి భారత ప్రజాసీకంపైనా, నాయకుల పైనా వున్నది. అందువల్ల కూడా ఈ శతజయంతి ఉత్సవాలను ఉత్సాహంతో దేశవ్యాప్తంగా జరుపుకొనడం మన విధ్యుక్తధర్మం. స్వధర్మ నిర్వహణంలో జాగరూకులమైవుండడానికి, నేటినుంచీ ప్రారంభమవుతున్న ఈ ఉత్సవాలు సహాయపడగలవనే భావిస్తున్నాము.

కొలంబో ప్రతిపాదనలను చైనా పూర్తిగా ఆమోదించలేదు.

సబ్రీ వెల్లడి: పెకింగ్‌ను ఒప్పించడానికి అరబ్ రిపబిక్ ప్రధాని కొత్త ప్రయత్నం

కైరో, జనవరి 16:

సరిహద్దు వివాదంపై భారత - చైనా దేశాలమధ్య దర్పలు పునఃప్రారంభం కావడానికి ప్రాతిపదికగా కొలంబో సమావేశం చేసిన ప్రతిపాదనలను చైనా ఇంతివరకూ సంపూర్ణంగా ఆమోదించలేదని గతరాత్రి సమైక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని వింగ్ కమాండర్ అలీసబ్రీ నుంచి ప్రజ్ఞవీమంగా అధికారరీత్యా ఒక సూచన వచ్చింది.

శ్రీ నబ్రీ, భారతప్రధాని శ్రీ నెహ్రూతోనూ, సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే తోనూ న్యూఢిల్లీలో సమాలోచనలు జరిపి సోమవారంనాడు ఇక్కడకు తిరిగి వచ్చారు.

చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్ లైకి శ్రీ నబ్రీ గతరాత్రి ఒక కేబుల్ పంపుతూ "భారత-చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోగలిగేందుకు, ఆఫ్రికా - ఆసియా రాజ్యాల సమైక్యతను పటిష్టం చేయటంలో చైనా బాధ్యతమైన పాత్ర నిర్వహించ గలిగేందుకు" అరు తటస్థరాజ్యాల ప్రతిపాదనలను ఆమోదించవలసిందని విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి బండారనాయకే ద్వారా చౌ-ఎన్‌లైకి తమకుపంపిన సందేశానికి సమాధానంగా శ్రీ నబ్రీ ఈ కేబుల్ పంపారు. చైనా ప్రధాని సందేశాన్ని శ్రీమతి బండారనాయకే శ్రీ నబ్రీకి న్యూఢిల్లీలో అందజేశారు.

పెకింగ్ సందర్శించవలసిందిగా చైనా ప్రధాని పంపిన ఆహ్వానాన్ని ఆమోదిస్తున్నట్లు శ్రీ నబ్రీ తమ సమాధానంలో తెలియజేశారు. అయితే ఇందుకు తేదీలు మాత్రం నిర్ణయించలేదు. ప్రస్తుతంలో తమకు తీరికలేదనీ, కాని ఆతరువాత వీలు చూసుకుని పెకింగ్ సందర్శించగలమనీ ఆయన చెప్పారు.

కొలంబో ప్రతిపాదనలు చైనా సంపూర్ణంగా ఆదిమోదించకపోయినట్లయితే, శ్రీ నబ్రీ పెకింగ్ వెళ్లి, శ్రీ చౌ-ఎన్‌లైకి నచ్చ చెప్పి, ఒప్పించడానికి ప్రయత్నించవచ్చునని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ ప్రతిపాదనపై ఏకపక్షంగా ఎట్టి వ్యాఖ్యానం చెయ్యక, ఆమోదించవలసిందని చైనాకు కొత్తగాచేసిన విజ్ఞప్తి ఇదిఅని ఇక్కడ అధికారవర్గాలవారు అంటున్నారు. చైనా తుది నిర్ణయం ఇంకా తెలియలేదు.

కొలంబో ప్రతిపాదనకు చైనా ఇచ్చిన వ్యాఖ్యానాలు, ఆ ప్రతిపాదనలను రూపొందించినవారి అభిప్రాయాలకు భిన్నంగా ఉన్నాయని శ్రీ నబ్రీ భావిస్తున్నారని కూడా దౌత్యవర్గాలవారు చెబుతున్నారు. ఈ ప్రతిపాదనలపై చైనా అభిప్రాయాలనుగూర్చి శ్రీమతి బండారనాయకే, ఇండోనీషియా విదేశాంగ మంత్రి శ్రీ సుబాండ్రియో ఇటీవలచేసిన ప్రకటనవట్ల వీరు ఆశ్చర్యం వెల్లడించారు.

రాష్ట్రంలో మైనరు ఇరిగేషన్ 1963-64 లో 533 లక్షలు ఖర్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15: ఆత్యవసర పరిస్థితిదృష్ట్యా అభివృద్ధి ప్రణాళికలను సంస్కరించవలసిందిగా ప్రణాళికా సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.

ఆ ప్రకారముగా రాష్ట్రప్రభుత్వము 1962 నవంబరు 29 వ తేదీన జరిగిన సమావేశములో భారీ, మధ్యరకము, పరద నిరోధము, ఇంజినీరింగ్ పరిశోధనలకుగాను 1962-63 కు రు 431 లక్షలు 1963-64 కు 447 లక్షలు కేటాయించింది.

ప్రభుత్వము కోరికప్రకారము ఈ గరిష్ఠ పరిమితికి లోబడి పథకాలవారీ వివరాలను సంపించివున్నారు.

మైనరు ఇరిగేషన్ కు సంబంధించి 1962-63 కు రు 190.26 లక్షలు 1963-64 కు రు 205 లక్షలు రాష్ట్ర ప్రణాళికక్రింద నిర్ణయించబడింది. ఈ సంవత్సరానికి ఇచ్చిన, వచ్చే సంవత్సరానికి ఖర్చుదంచిన అదనము మొత్తాలు ఇందులో చేరలేదు. 1962-63 కు కేటాయించిన 67.5 లక్షలు, 1963-64 కు కేటాయించిన రు 328 లక్షల ఆదనపు మొత్తమునకు ప్రతిపాదనలను విడిగా ఆమోదము నిమిత్తము ప్రభుత్వానికి పంపించారు. ఈ అదనము మొత్తములతో కూడా మైనరు ఇరిగేషనన్‌కు 1962-63 లో 257.76 లక్షలు, 1963-64 కు రు 533 లక్షలు అవుతుంది.

పొదుపు కోసం మరమ్మతులనిల్పుదల

కేంద్ర పర్యాటకశాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 16: దేశంలో కేంద్ర ప్రభుత్వం తాలూకుభవనాల పొదుపరి మరమ్మత్తులను ఆపివేయడానికి కేంద్ర పర్యాటకశాఖ నిర్ణయించింది.

ఈ నిర్ణయం ప్రభుత్వవ్యయంలో పొదుపుకోసం చేయబడింది. ఇందువల్ల 1963-64 లో రు. 150 లక్షలు కలిసివస్తుందట.

చైనా పాకిస్థాన్ సరిహద్దు ఒప్పందం

వచ్చేనెల మధ్యలో సంతకాలు జరగవచ్చునట

కరాచీ, జనవరి 16: చైనా, పాకిస్థాన్ సరిహద్దు గురించి ఇటీవల కుదుర్చుకొన్న ఒప్పందంపత్రాలు వచ్చేనెలమధ్యలో సంతకాలకు సిద్ధంకాగలవని అనుకొంటున్నారు.

పాకిస్థాన్ విదేశాంగమంత్రి మహమ్మదాలీ ఖ్వాజా లాహోర్ రైల్వేస్టేషన్‌లో పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ ఈ సంగతి వెల్లడించారు. తమ పెకింగ్ ప్రయాణానికి ఇంకా తేదీ నిర్ణయంకాలేదనీ, పాకిస్థాన్ భూభాగాలను వేటినీ చైనా కోరటంలేదనీ అయన తెలిపారు.

మద్యనిషేధంపై శాసనసభ్యుల వైఖరి

కేరళలో లిఖితపూర్వకంగా అందజేసే ఏర్పాటు

త్రివేండ్రం, జనవరి 16: మద్యనిషేధ సమస్యపై శాసనసభ్యులు నేడుకూడా తమ అభిప్రాయాలను లిఖితపూర్వకంగా అందజేయవచ్చని ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో సూచించారు. అలా తెలియజేస్తే ఢిల్లీలో జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశ సందర్భంలో వాటిని దృష్టిలో పెట్టుకు నే వీలుంటుందన్నారు. శ్రీ శంకర్ రేపే బయలుదేరి వెడుతున్నారు.

టిబెట్‌లో సిక్కిం, భూటాన్ వలస ప్రభుత్వాలకు అనుమతి

చైనా కుతంత్రం: ప్రధాని నెహ్రూకు పి. ఎస్. పి. నాయకుల హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 16: సిక్కిం, భూటాన్ వలస ప్రభుత్వాలను టిబెట్‌లో ఏర్పాటు చేసుకోవడానికి చైనీయులు అనుమతించారంటూ అందిన వార్తలను ప్రధాని శ్రీ నెహ్రూ దృష్టికి తీసుకుని వచ్చామని లోక్‌సభలోని పి. ఎస్. పి. వర్గం ఉపనాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ నేడు ఇక్కడ తెల్పారు.

శ్రీ కామత్, తమ సహచరులు శ్రీయుతులు హేమ్ బారువా, నాథ్ పాయ్, ఆర్. పి. సిన్హాలతో పాటు ఈ సాయంత్రం శ్రీ నెహ్రూను కలుసుకున్నారు:

"ఈ కిటుబొమ్మ ప్రభుత్వాలను" గుర్తించవలసిందిగా చైనా "కొన్ని ఇరుగుపొరుగు రాజ్యాలను" వత్తిడి చేస్తోందని కూడా తాము ప్రధానమంత్రికి తెల్పామని శ్రీ కామత్ విలేఖరులకు చెప్పారు.

తమకు అలాంటి సమాచారమేమీ అందలేదని శ్రీనెహ్రూ సమాధానం చెప్పారని అయన తెలియజేశారు.

శ్రీ కామత్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఈ సంగతి "సుమారైన నిశ్చిత నియమవర్గం" నుంచి గతవారంలో తమకు తెలియవచ్చిందని ప్రకటించారు.

వస్తుతంలో ఇంతకుమించి వివరాలు ఏమీ అందలేదన్నారు.

వలస ప్రభుత్వాలను గుర్తించవలసిందిగా చైనా వత్తిడిచేస్తున్న "ఇరుగు పొరుగు రాజ్యాలు" బర్మా, నేపాల్ దేశాలేనని శ్రీకామత్ పేర్కొన్నారు.

ప్రభుత్వానికి ఇంత ముఖ్యమైనసమాచారం అందకపోవడానికి కారణం ఏమిటి? అని అడుగగా "అది అంతే. ఇట్లా జరగటం ఇదే మొదటి సారికాదు." అని శ్రీ కామత్ సమాధానం చెప్పారు,

శ్రీ కామత్, అయన సహచరులు ప్రధాన మంత్రితో 45 నిముషాల పాటు మంతనాలు సాగించారు. కొలంబో సమావేశం ప్రతిపాదనలను గూర్చి, నేపాల్, పాకిస్థాన్ దేశాలతో భారతదేశం సంబంధాలను గూర్చి, దేశ రక్షణ కార్యక్రమాలను గూర్చి వీరు చర్చించారు.

కొలంబో సమావేశం ప్రతిపాదనలను, వాటిపై ఇవ్వబడిన వివరణలను 20 వ తేదీన వెల్లడించడానికి, ఆ సమావేశంలో పాల్గొన్న ఇతర రాజ్యాల అనుమతి పొందగలమని శ్రీమతి బండారనాయకే తమకు సూచించినట్లు, శ్రీ నెహ్రూ శ్రీ కామత్‌కు చెప్పారని తెలిసింది. ఈ పరిస్థితులలో ఆ ప్రతిపాదనలను ఇప్పుడే బయటపెట్టడం ఉచితంకాదని శ్రీ నెహ్రూ భావించారు.

చైనీయులు తమ అభిప్రాయాలను భారత దేశానికి కాక, కొలంబో సమావేశంలో పాల్గొన్న రాజ్యాలకు అందజేయగలరని కూడా ప్రధాన మంత్రి చెప్పినట్లు తెలిసింది.

భారత-నేపాల్ సంబంధాలు అభివృద్ధి చెందుతునే ఉన్నాయని శ్రీ నెహ్రూ చెప్పారు.

దేశరక్షణ కృషిలో ఔదాసీన్యం ప్రబలే ప్రమాదం కలదనీ, పార్టీ మనస్తత్వాన్ని విడిచి చెయ్యగా ఉన్నదనీ పి. ఎస్. పి నాయకులు ప్రధానమంత్రికి నొక్కి చెప్పారు.

అలాంటి భయం పెట్టుకో నవసరంలేదని శ్రీ నెహ్రూ వారికి హామీ ఇచ్చారట.

కొలంబో ప్రతిపాదనలు

23, 24 తేదీలలో పార్లమెంటు చర్చ

న్యూఢిల్లీ, జనవరి 16: సమాలోచనల ద్వారా భారత-చైనా సరిహద్దు తగాదాను పరిష్కరించుకొనడానికి కొలంబోసమావేశం చేసిన ప్రతిపాదనలపై పార్లమెంటు ఉభయసభలు ఈ 23, 24 తేదీలలో చర్చిస్తాయని తెలియవచ్చింది.

అంతకుముందు బహుశా ఈ 21 వ తేదీన పార్లమెంటు సమావేశం ప్రారంభం కాగానే ప్రధాని శ్రీ నెహ్రూ కొలంబో ప్రతిపాదనలను వాటికి సింహళ, ఘనా ప్రతినిధివర్గాలు ఇటీవల న్యూఢిల్లీలో ఇచ్చిన వివరణను ఉభయసభలలోనూ ప్రతిపాదిస్తారు.

అయితే ప్రధాన ప్రతిపాదనలు మాత్రం 20 వ తేదీన కొలంబోనుంచి విడుదల అవుతాయి.

చర్చకు వచ్చే ప్రభుత్వ తీర్మానం పాఠం ఇంకా పార్లమెంటు సెక్రటేరియేట్‌కు అందలేదు.

బంగారం కంట్రోలు ఉత్తరువులు

తిరుపతి దేవస్థానానికి వర్తింపు

తిరుపతి, జనవరి 16: శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారుకూడా బంగారం అమ్మకానికిగాని, స్వామి వారికి అభరణాలు, వాహనాలు వగైరాలు చేయించడానికిగాని తగిన లైసెన్సును, ప్రభుత్వం జారీచేసిన బంగారం కంట్రోలు ఉత్తరువుకింద పొందవలసివుందని ఎక్సయిజు అధికారులు స్పష్టంచేశారు.

భక్తుల హుండీలు, కానుకల్వారా దేవాలయ అధికారులకు బంగారం వస్తుంది. ఇంతవరకు ఇలా వచ్చిన బంగారాన్ని కరిగించి, కడ్డీలుగా మార్చి సాలీనా ఒకదఫా వేలంపాట వేసేవారు. ఈ బంగారంలో కొంతభాగంతో స్వామి వారి ఆలంకరణ ఆభరణాలు, వాహనాలు వగైరాలు చేయించేవారు ప్రభుత్వం జారీచేసిన బంగారం కంట్రోలు నిబంధనలప్రకారం చేసేస్థానంవారు ఇగముంచి తమవద్దవున్న స్వామివారి ఆభరణాలు, బంగారం నిల్వలు వగైరాల వివరాలు అధికారులకు తెలియజేయవలసి వుంది. ఈ ఉత్తరువు ప్రకారం అవసరమైన ఇతరత్రా లైసెన్సులను పొందవలసి వుంటుంది.

జర్మనీ సమస్య తేలేవరకు నిరాయుధీకరణ అసాధ్యం

కృశ్చేవ్ వాదం: రష్యా 100 మెగాటన్నుల అణ్వస్త్రం నిర్మించినట్లు వెల్లడి

బెర్లిన్, జనవరి 16:

ఐరోపా నలుమూలలా సర్వనాశనం చేయగల 100 మెగాటన్నుల బాంబును రష్యా నిర్మించిందని రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నేడు తూర్పు జర్మన్ కమ్యూనిస్టు కాంగ్రెసులో వెల్లడించారు.

"అయినా స్వర్గానికి పోవాలని మనకు లేదు. ఈ భూమిమీదనే మన రాజ్యాలను సృష్టించుకోవాలని వున్నది. ఏ తగాదా లున్నా సంప్రతింపులద్వారా తేల్చుకోవాల్సిందే గాని యుద్ధంద్వారా గాదు." అని శ్రీ కృశ్చేవ్ వివరించారు. ఈ భయంకరమయిన అస్త్రాన్ని ఏ పశ్చిమ జర్మనీలోనో ఫ్రాన్సులోనో పేల్చినా అది "మీకూ, మాకూ, కూడా తగుల్తుంది" అని హెచ్చరించారు. ఇంకా ఇలా అన్నారు.

"అటువంటి అస్త్రాలను మానవాళిపై ప్రయోగిస్తే పెద్ద నగరాలన్నీ ధ్వంసంగావడమే గాక దాదాపు 8 కోట్లమంది ప్రజలు జర్మనీ, ఇటలీ, ఫ్రాన్సు, చైనా, జపాన్,లలో కూడా కలుపుకుని ఆహుతి అవుతారు."

"యుద్ధం ద్వారా సోషలిజం విజయాన్ని కాంక్షించేవారు శాంతిమార్గం మార్క్సిజానికి విరుద్ధమంటున్నారు. కాని ఇది నిజంకాదు."

"విభేదాల పర్దుబాటుకు కమ్యూనిస్టు పార్టీలు కలుసుకోవాలనడం ఇప్పుడు తగదు. కొంత వ్యవధికావాలి. వేడి చల్లారాలి. వెంటనే సంప్రతింపులు జరిగితే ఈ భేదాభిప్రాయాల పరిష్కారానికాశాలు స్వల్పమేనని అనుకుంటాము."

"జర్మనీ శాంతి సంధిపై సంతకాలు జరిగే వరకు నిరాయుధీకరణ గురించిన వత్తిడం కుదుర్చుకోవడంలో అభివృద్ధి ఆశ్చర్యకరమే కనిపించదు."

"పశ్చిమ బెర్లిన్ స్వేచ్ఛానగరంగా వుండాలి. సమితి పతాక కాయిని విదేశీ సైన్యాలు కొంతకాలంపాటు వుండి పోయి నివ్వవచ్చు. రెండు బెర్లిన్‌ల విషయంలో కూటాలు పాశాన్ని పాశ్చాత్యులు గుర్తుకు తెచ్చుకోవాలి. యుద్ధప్రమాదాన్ని నివారించాలంటే బెర్లిన్ సమస్య పరిష్కారమై తీరాలి. జర్మనీ శాంతి సంధిని ఒకరికి లాభదాయకంగాను, మరొకరికి నష్టంకలిగించే విధంగాను, కుదుర్చుకోళ్కూడదు."

"ఈనాడు సోవియట్ యూనియన్ శక్తివంతమయిన సోషలిస్టు రాజ్యం. అనేక యూరపియన్ దేశాలలో సాధించబడిన అర్థికాభివృద్ధిని మించి సాధించగలిగింది. ఇప్పుడు అమెరికాతో పోటీపడుతున్నది. పారిశ్రామిక్రోత్పత్తి నాలుగేళ్లలో 39 శాతంకి పెరిగింది. అర్థికవ్యవస్థ విషయంలో మార్క్సిస్టులు మార్పుకు వీలయ్యే విధానాన్ని అనుసరించారని. అర్థిక నాయకత్వ మార్పుకు ముఖ్యమయిన నిర్ణయాలు జరిగాయి. ప్రజల జీవన ప్రమాణాలు ఇంకా వృద్ధిచెందుతాయి."

"శత్రువుల చర్యలవల్లనే తూర్పు జర్మనీ అర్థిక వ్యవస్థ వృద్ధికి అంతరాయాలు కలుగుతున్నాయి. పశ్చిమ జర్మనీ సైనికతత్వవాదులు తూర్పు జర్మనీని ఆక్రమించుకోవాలని పథకం వేస్తున్నారు. అయినా నవ జర్మనీ బలపడుతున్నది. సోషలిజం నిర్మాణంలో చాలా కష్టమయిన వ్యవసాయ వ్యవస్థ కేంద్రీకరణ జయప్రదంగా సాధించగలిగారు. ఉత్పాదక శక్తి ఏటా 9 శాతం పెరిగినట్లు విని సంతోషించాను. ఏది ఏలావున్నా, జర్మన్ ప్రజలు ఐక్యమై మార్క్సు-లెనిన్‌ల పతాక కాయిని పురోగమిస్తారు."

"దనికవాదంలో కంటె సోషలిజంలోనే మనిషిలో పనిపట్ల ఆసక్తి బాగా పెరగాలి."

"పశ్చిమ జర్మనీలో రాజకీయజీవితం నాజీల ధోరణిలో వున్నది. ప్రాదేశిక హద్దులుదాటి ఇతరులని రాబట్టాలని పత్రికలు, పుస్తకాలు, వ్రాస్తున్నాయి. కాని యుద్ధమే వస్తే మొదటి క్షణంలోనే పశ్చిమజర్మనీఅంతా కాగడా వలె మండుతూ వుంటుందని తెలియదు."

"అంతర్జాతీయంగా శక్తిసంపదలు ఇప్పుడు సోషలిస్టు కూటానికే ఎక్కువ అనుకూలంగా మారుతున్నవని రష్యా వ్యతిరేకులు కూడా అంగీకరిస్తున్నారు. సామ్రాజ్య వాదులకు అణ్వాయుధాల రంగంలో గుర్తబలం ఇక లేదు. అమెరికా కూడా ఈనాడు ఎదురుదెబ్బకు తట్టుకోలేని స్థితిలోవున్నది."

భవిష్యత్తువట్ల మనకు ఆశవున్నది. యుద్ధాన్ని మనంకోరం. సామ్రాజ్యవాదులు తమ ఎలలో కొన్ని తటస్థరాజ్యాలను ఇరికించాలని చూస్తున్నారు."

"రష్యా ఎన్నడూ అణుయుద్ధం ప్రారంభించాలని అనుకోలేదు. క్యూబాపై దాడిని ఆపాలనే తలవాం. క్యూబాను రక్షించిన శక్తులు బలపడుతున్నాయి. రాకెట్లు ఎక్కడవుంచితే ఏమి! ఎవరిమీదయినా ప్రయోగించచ్చు. వాటిశక్తీ, తాకిడి, తగ్గలేదు. అమెరికాకు 40 వేల అణ్వస్త్రాలున్నాయట: కాని మాకు అవసరాన్నిమించి బోలెడున్నాయి."

"శాంతియుత సంధా అనుసరించడం అంటే మార్క్సిజం నుంచి తిరోగమించడంకాదు. ఒక్కప్పుడు అనేగా ద్వితీయయుద్ధం ముగిశాక బ్రిటిష్ కమ్యూనిస్టులతో స్టాలిన్ మాట్లాడుతూ శాంతిమార్గాన పోషలిజం విజయం సాధించగలదన్న ఆశను వెల్లడించారు. ఆ పంగతి ఇంగ్లీషు కమ్యూనిస్టులకు తెలుసు; అల్బేనియన్లకుకాదు. కమ్యూనిస్టు పార్టీలమధ్య విభేదాలు తాత్కాలికమే. ఆసంగతి మర్చిపోరాదు. అల్బేనియాతో మాకు విభేదాలున్నాయి. అలుగా అదేశం సోషలిస్టుదేశం కాదని ఎవరు అనగలరు? మార్క్సిస్టు-లెనినిస్టు పంథా నుంచి జారిపోయేవారితో రాజీపేసుకోబోము అల్బేనియా నాయకులు యుద్ధంగురించి వూరికే వువ్వాళ్లాలిస్తూంటారు. అంతకు మించి వారేంచేయలేరులెండి. ప్రస్తుతస్థితిలో సహజీవనం చాలా ముఖ్యం."

వేతనీ పదవీకాలం పొడిగింపు

మైసూర్‌లోకూడా యథాస్థితి

న్యూఢిల్లీ, జనవరి 16: శ్రీ విష్ణురాం మేధీని మరి కొంతకాలంపాటు మద్రాసు గవర్నరుపదవి వహించవలసిందిగా కోరినారు.

రాష్ట్రపతి భవనంనుంచి నేటి పొద్దుగాలం క్రింది ప్రకటన వెలువడింది.

ఈనెలో పదవీకాలం పూర్తి కాబోవు శ్రీ విష్ణురాంమేధీని మద్రాసు గవర్నరుగా మరి కొంతకాలం వ్యవహరించవలసిందిగా రాష్ట్రపతి కోరియున్నారు.

పూర్వపు ఏర్పాటుప్రకారం శ్రీ మేధీ పదవీకాలం జనవరి 23 వ తేదీతో పూర్తికాబోతున్నట్లు తెలుస్తున్నది.

మద్రాసు గవర్నర్ పదవిని ప్రస్తుతం మైసూర్ గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్ స్వీకరించాలని ఇంతకుముందు నిర్ణయమైనది. శ్రీ వడయార్ మైసూర్ గవర్నర్ పదవీకాలాన్నికూడా పొడిగిస్తున్నారు.

దేశంలో ఆహారపరిస్థితి తొలగిపోయే వరకు శ్రీ మేధీ మద్రాసు గవర్నర్‌గా వుండగలవని అనుకొంటున్నారు.

అత్యవసరపరిస్థితి అంతమొందే వరకు మార్పులుచెయ్యడం ప్రభుత్వం అభిమతంకాదు కాబట్టి వడియార్‌ను మద్రాసు గవర్నర్‌గా నంపోయత్నం విరమించబడినట్లేనని కూడా తలంచుచున్నారు.

చైనాతో సంబంధంవున్న వ్యాపారసంస్థలు

వెలివేస్తూ ప్రభుత్వ వుత్తర్వు

హైదరాబాద్, జనవరి 15: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు చైనాతో లావాదేవీలువున్న కొన్ని సంస్థలను పేర్కొనివారితో వ్యాపారసంబంధాలు పెట్టుకోకూడదని ప్రభుత్వశాఖలను ఆదేశించారు.

ఇట్లా పేర్కొన్నజాబితాలో ఈక్రింది కంపెనీలువున్నాయి: ఆంధ్రాఫ్రేడ్ జెనెట్ మెంటు కార్పొరేషన్ గుంటూరు; యస్. వీరయ్య అండ్‌సన్సు పరమారు; గుంటుపల్లి అండ్‌కో,గుంటూరు; నవభారత్ అగ్రికల్చరల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్ విజయవాడ; నవభారత్ ఎంటర్‌ప్రైజెస్ ((ప్రవేట్) లిమిటెడ్ హైదరాబాద్; న్యూపెకింగ్ చైనీస్ రెస్టరెంట్,హైదరాబాద్, న్యూ పెకింగ్ చైనీస్ రెస్టరెంట్ సికింద్రాబాద్, నాంకింగ్ చైనీస్ రెస్టరెంట్ సికింద్రాబాద్ (ప్రేవేట్ షాంగ్రై డైయర్సు అండ్ క్లీనర్సు హిమయత్ నగర్ హైదరాబాదు, న్యూషాంగ్రై డైయర్సు అండ్ క్లీనర్సు, హైదరాబాద్; జాన్ లీ అండ్ కంపెనీ హైదరాబాద్, సికింద్రాబాద్; న్యూషాంగ్రై డైయర్సు అండ్ క్లీనర్సు కాచిగూడా హైద్రాబాద్; చైనీస్ రెస్టరెంట్ విశాఖపట్నం; రోహిన్ అండ్ కెన్‌నూర్ అండ్ కోమామార్టు విశాఖపట్నం.

స్టాక్ మార్కెట్లకు సెలవు

బొంబాయి, జనవరి 17: స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బొంబాయి, కలకత్తా, మద్రాసు స్టాక్ మార్కెట్లకు సెలవు ఇచ్చారు. తక్కినమార్కెట్లనుగూడా మూసారు.

వివేకానందస్వామి

(నిన్నటి తరువాయి)

ఆదినములలో నరేంద్రుడు బ్రహ్మ సమాజముపై దృష్టినిలిపి, రామమోహన రేవేంద్రనాథ టాగూరు (ప్రభుతుల నిర్వచనములను ఎరిగివాడు. మహావక్తయైన కేశవచంద్రసేన్ ఉపన్యాసము వలనయుసకుల అరాధ్య దైవమై యుండువాడు.

1878 లో బ్రహ్మసమాజములో చీలిక తీర్పడినది. పండిత శివనాథశాస్త్రి, విజయకృష్ణ గోస్వాములు సాధారణ బ్రహ్మ సమాజమను పేరిట ఒక శాఖను స్థాపించిరి. ఏ విషయముపైన సమీక్షించినగాని స్వీకరించుట నరేంద్రుడు డిక్షోస్థపరుడాడుకాదు. కావున నవ్యోకావున నవ్యోద్యమములు, మూఢాచారములకు దిగదుడుపనను ఉద్యమములపై ఆతనికి ప్రీతి కుదిరెను. సాధారణ బ్రహ్మసమాజమందుమను జాతి, మత భేదములను గణింపక, నిమ్నజాతుల విద్యాభివృద్ధికై ఏర్పడిన మరొక యుద్యమమందును ఆతడు ప్రవేశించెను. బ్రహ్మచర్య మనిన ఆతనికి చాల మక్కువ యుండెడిది.

తండ్రి అప్పుడు వివాహ ప్రసక్తిని దెచ్చువాడు "నీకు పెద్ద కట్నము వచ్చును. దానితో ఇంగ్లండు పోయి ఐ. సి. యస్. పరీక్షకై నీవు చదువవచ్చును" అని అత డాశపెట్టువాడు. కొడుకు "సహేమిరా" యని ఎదురు తిరుగువాడు. ఈ రీతి ప్రసంగము వచ్చునపుడు ఈశ్వరలీల వలన ఏదో యొక ఇబ్బంది తలమానుచుండెడిది. అంతటితో ఆ ప్రయత్నము విరమింపవలసివచ్చుచుండెడిది.

గృహస్థాశ్రమ సన్యాసాశ్రమములనుగురించి తరచుగ నాతడు పర్యాలోచించుచుండెను. సన్యాసాశ్రమము మీదనే ఆతని మనసు మొగ్గుచుండెడిది. ఈశ్వరుని గురించి తెలిసికొనవలెనని ఆతడు మక్కువపడెను. ఒకప్పుడు కొందరు మిత్రులతో గలసి నరేంద్రుడు మహర్షి దేవేంద్రనాథ టాగూరును చూచెను. తరువాత మహర్షి గంగపై నావలో వసించుచుండగా నరేన్ ఆయనయొద్దకు పోయి "అయ్యా! మీరు దేవుని చూచితిరా?" అని ప్రశ్నించెను. ఆ ప్రశ్నకు ప్రత్యుత్తరమీయజాలక దేవేంద్రుడు "బాలకా! యోగి కుండు కన్నులు నీకు గలవు" అని పలికెను. నరేన్‌కు ఆశాభంగము కలిగెను. తరువాత ఇతర మతాచార్యుల యొద్ద కరిగి, ఆతడడిగి ప్రశ్నించెను. ఎవ్వరును ప్రత్యుత్తరమీయజాలరైరి. ఆకస్మికముగ ఆతడు శ్రీరామకృష్ణుని జ్ఞప్తికి దెచ్చుకొనెను. మొట్టమొదట ఆయన పరమహంసను 1881 నవంబరులో చూచెనుగదా! పరమహంసకు నరేంద్రనాథ మిత్ర అను శిష్యు డుండెడివాడు. అచట భక్తిగీతములు పాడుటకై నరేంద్రుడు పోయెను నరేంద్రుని గానము పరమహంసకు విశేషనందము గలిగించెను. ఆతని గురించిన కుశలప్రశ్న లడిగి "వాయనా! దక్షిణేశ్వరమునకు రమ్ము" అని శ్రీరామకృష్ణుడు నరేంద్రు నాహ్వానించెను. కావున నరేంద్రునితో దక్షిణేశ్వరమునకు పోయి పూర్వోక్త ప్రశ్న నడిగి పరమహంస ప్రత్యుత్తర మెట్టిదై యుండునో తెలిసికొనవలెనని నరేంద్రు డుద్దేశించెను. ఇరువురు సమావేశమునకు

నెల్లూరుజిల్లాలో కలరా ఉధృతం

42 గ్రామాలకు వ్యాప్తి: ఇప్పటికి 57 మంది మరణం

(స్వకీయ విలేఖరి) నెల్లూరు, జనవరి 16:

నెల్లూరుజిల్లాలో 8 తాలూకాలకు కలరావ్యాధి వ్యాపించింది. మొత్తం 184 మందికి సోకగా 57 మంది మరణించారు. ఒక్క నెల్లూరు పట్టణంలోనే 120 మందికి సోకగా 18 మంది మరణించారు.

నెల్లూరు పురపాలక సంఘం ప్రాంతంతోనహా జిల్లా అంతటిని కలరాప్రాంతంగా జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ ప్రకటించారు.

డిశంబర్ 12 నుండి యింతవరకు నెల్లూరుపట్టణంలో 120 మందికి సోకగా 18 మంది చనిపోయారు. కలరా సోకినవారిలో ఎక్కువమంది, పట్టణ సరిహద్దులలోని పెన్నా నదిగట్టువద, జిబూతాయెబ్ కాల్వగట్టున, కార్పేట్లో కాల్వగట్టున నివసించేవారు.

కలరాభాధ్యం జిల్లాలోని 8 తాలూకాలలో 42 గ్రామాలకు వ్యాపించింది. ఆ తాలూకాలు: నెల్లూరు, కావ్వూరు, పొదిలి, కందుకూరు, కావలి, దర్శి, ఉదయగిరి, నూజ్వీడు పేట. ఈ తాలూకాలలో డిశంబర్‌నుండి కలరా పోకుతున్నది. కావ్వూరు తాలూకాలో 74 మందికి సోకగా 15 మంది మృతిచెందారు. 17 గ్రామాలలోనే 43 మందికి సోకగా 15 మంది చనిపోయారు అని తెలియవచ్చింది. పెద్దపుత్తేడు గ్రామంలో 35 మంది కలరాబాధ్యానికి గురియ్యారు. కలరా ఉధృతరూపం దాల్చినందున కేంద్ర సమాచారశాఖమంత్రి డా॥ టి. గోపాలరెడ్డి. యిటీవల నెల్లూరు జిల్లా పర్యటనలో పెద్దపుత్తేడు కార్యక్రమాన్ని రద్దుచేసుకున్నారు.

రాపూరు తాలూకాలో 3 గ్రామాలకు. కావలి తాలూకాలో ఒక గ్రామానికి, కందుకూరు తాలూకాలో ఒక గ్రామానికి యీ వారంలో కలరాబాధ్యం వ్యాపించింది.

మిఠాయిలు, ఐస్‌క్రీమ్, చల్లటిసోడాలు అమ్మరాదని, ఆయా అంగళ్లవాళ్లకు నోటీసులు జారీచేయబడినవి.

నెల్లూరుజిల్లా ఆరోగ్యశాఖాధికారి శ్రీ జి. కొండారెడ్డి కలరాసోకిన ప్రాంతాలన్నిటిలో పర్యటిస్తున్నారు. కలరావ్యాధి, కొత్తప్రాంతాలకు వ్యాపించకుండా విరోధకవర్యలు చురుకుగా తీసుకుంటున్నారు. నెల్లూరు మునిసిపల్ ఆరోగ్యశాఖాధికారి తమ సిబ్బందితో నిన్న, పినిమాలదగ్గర యిరుకుచోట్లు వున్న దుకాణాలు, దుకాణాలపై దాడిజరిపి నిషేధించబడిన తినుబండారాలు వగైరా వ్యానులో తీసుకపోయారు.

బుచ్చిరెడ్డిపాళెం సమితి ప్రాంతంలో కలరా నిరోధనసమితి అధ్యక్షుడు శ్రీ కొడ్ల లక్ష్మీనరసింహారెడ్డి, బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరుగార్లు ఆ ప్రాంతమంతా తిరిగి సుమారు 5 వేల మందికి కలరా ఇంజక్షన్లు వేయించారు. జిల్లా మొత్తంమీద 70 వేల మందికి జిల్లా ఆరోగ్య శాఖవారి ఇంజక్షన్లు వేయించారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, జనవరి 15: ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి 17వ తేదీన బాలియాణీ షేడ్ వెడతారు. పంచాయతీసమితి భవనానికి అంతస్థాపన, సైన్స్ లేబొరేటరీకి ప్రారంభోత్సవం జరిపి ఆ రోజునే తిరిగి వస్తారు.

ఇరిగేషన్ విద్యుత్‌శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి 16 వ తేదీన కర్నూలు వెడతారు. 17 వ తేదీన కెండ్ల నైద్య, ఆరోగ్య ప్రదర్శనమును ప్రారంభించి 18 ఉదయానికి తిరిగివస్తారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జనవరి 16: నాగపూర్, రిక్రూటింగ్ జోన్ రిక్రూటింగ్ ఆఫీసరు లెఫ్టినెంట్ కర్నల్ పి. పి. ఉదయం గవర్నరును కలుసుకున్నారు.

సాయంత్రం గవర్నరు పాత్యపుస్తక గ్రంథాలయమును, పబ్లిక్‌గార్డెన్సు అందాంతా మంటపంలో ప్రారంభించారు.

రాత్రికి గవర్నరు, గుజరాత్ గవర్నరు శ్రీ ఫకీరీ నవాజ్ జంగ్, బేగం మెహిదీనవాజ్ జంగ్‌లవద్దకు వెళ్లారు.

1963-64 బడ్జెటు

27 న మంత్రిమండలి పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16: ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి జనవరి 27 వ తేదీన ఉదయం 10 కు 1963-64 సంవత్సరం తాలూకు బడ్జెటు ప్రతిపాదనలను చర్చించే నిమిత్తము సమావేశమవుతుంది.

నేడు అక్కడ సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశము శాసనసభ ముందుంచవలసిన కొన్ని ముసాయిదా బిల్లులను పరిశీలించారు. మంత్రివర్గము నెడు సహకార సంస్థల బిల్లు, గ్రామపంచాయతీ బిల్లు, ఆంధ్ర వైద్య శాస్త్రవిద్యలలో వైద్యులరిజిస్ట్రేషన్‌కు సంబంధించిన బిల్లును పరిశీలించారు.

విశాలఖండం, భీమవరం, పామర్రుకోట, గుంటూరు మునిసిపలు కవ్వుళ్ల ఎన్నికలను వాయిదా వేసేబిల్లునుకూడా మంత్రివర్గము పరిశీలించారు.

ఇనిగళ కొన్ని మామూలు విషయాలను కూడా మంత్రివర్గము పరిశీలించారు కాని ఎక్కువకాలము ముసాయిదా బిల్లులకే వినియోగించారు.

సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

కాచిగూడా పోలీసులు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ పి. నరసింహారెడ్డి సంఘ విద్రోహ చర్యలకు సంక్రాంతిపండుగ రోజుల్లో ఇద్దరు స్త్రీలతో సహా 45 మందిని అరెస్టుచేసి జైలుబుకిట పదిలేశారు. జూదము, వ్యభిచారం, దొంగసారా విక్రయం, గాలిపటాలు ఎగురవేసిన వేరాలకు ఈ అరెస్టులు జరిగాయి.

నెహ్రూతో భూటో మంతనాలు

న్యూఢిల్లీ, జనవరి 16: పాక్ పరిశ్రమల మంత్రి శ్రీ భూటో నేటి ఉదయం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కలుసుకొని ఆయనతో 45 నిమిషాలసేపు మంతనాలు జరిపారు.

సర్దార్ స్వరణ్ సింగ్‌గూడా అప్పుడు అక్కడే వున్నారు.

ఈ మాటల సందర్భంలో శ్రీ నెహ్రూకు తాను పాక్ అధ్యక్షుని అభినందనలు అందజేశారని శ్రీ భూటో అనంతరం పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

అంతకుముందు శ్రీ భూటో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ కలుసుకున్నారు. రాజఘాట్‌కు వెళ్లి మహాత్మాగాంధీ సమాధిని దర్శించి, దాని పై పూలమాలలు వుంచారు.

రాజధాని వార్తలు

పురాణాపూల్‌లో 'వివేకానంద కాలనీ'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 16: ఇర్కుడ నిర్మిస్తున్న చక్కని ఇరుకీదు ఇళ్ళపలనముల్లకిగూడెములలో వుండే వారికి చాలా సౌకర్యము ఏర్పడగలదనీ, నివసించేప్రాంతమును శుభ్రగా వుంచేబాధ్యతలను వారు గుర్తించగలరనీ తాము ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

ముఖ్యమంత్రి, మురికివాడల నిర్మూలన పథకముక్రింద 9.17 లక్షరూపాయల వ్యయంతో నిర్మిస్తున్న తక్కువ ఖరీదు ఇళ్ల నిర్మాణమునకు పురానాపూల్ వంతెన ప్రాంతములో శంకుస్థాపనచేశారు. పుత్తవానికి మునిసిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. మేయర్ శ్రీమతి కుముదినీదేవిస్వాగతము చెప్పారు.

"విశాల హైదరాబాద్‌లో మురికి గూడెముల నిర్మూలనకు రు 4,13,57,103వరకు ఖర్చు అవుతుంది. త్వరితగతి ప్రణాళికాకాలంలో కార్పరేషన్‌కు ప్రభుత్వము ఈ కార్యక్రమమునకు రు 13 లక్షలు ఏర్పాటుచేసి వున్నారు. ఈ స్థలంలో రు 3,09,000 ఖర్చుతో 228 నివాసాల నిర్మాణము 1964 మార్చిలోగా పూర్తి అవుతాయి" అని శ్రీమతి కుముదినీదేవి అన్నారు

ఈ వాడకు 'స్వామి వివేకానంద కాలనీ' అని నామకరణము చేయనున్నట్లు మేయరు ప్రకటించారు.

ముఖ్యమంత్రి ఉపన్యాసములో సమష్టి మదరాసులో గృహనిర్మాణ మంత్రిగావున్న రోజులను స్మరించి అప్పటికీ ఇప్పటికీ చాలా మార్పులు జరిగాయన్నారు.

హైదరాబాదు నగరములో తక్కువ ఖరీదు ఇళ్ల ఎక్కువగా అవసరం అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భమున వారు రిక్షావాళ్ళ అవస్థలను ఉదహరించారు.

తక్కువ ఖరీదు గృహనిర్మాణమునకు పూనుకున్నందుకు మునిసిపల్ పరిపాలనాశాఖమంత్రిని, కార్పరేషన్‌ను అభినందించారు.

మంత్రి శ్రీఆలపాటి వెంకట్రామయ్య మాట్లాడుతూ దీనజనులపట్ల అత్యంత శ్రద్ధ చూపుతున్నందుకు ఆనందము వెల్లడించారు. వారి ప్రేరణవల్లనే తక్కువ ఖరీదు ఇళ్ళ నిర్మాణము నకు పూనుకోగలుగుతున్నామన్నారు.

దుబారా లేకుండుటకుగాను నిర్మాణము కార్పరేషన్ ఆజమాయిషీని జరుగుతుందన్నారు.

డిప్యూటీ మేయర్ శ్రీ జయాచార్ వందన సమర్పణచేశారు.

పాత్యపుస్తక గ్రంథాలయం

గవర్నరు శ్రీనగేశ్ ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 15. ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఎన్. చెంచయ్య శ్రీ నగేశ్ ఒకచేయి యొక్క ఆధ్వర్యంలో ఉన్నత విద్యార్థులలో విద్యావృద్ధి, క్రీడాశక్తి, అల్మ విశ్వాసముల పైన ఆధారపడి వుంటుందన్నారు.

హైదరాబాద్ పాత్యపుస్తకసహకార గ్రంథాలయమును ప్రారంభిస్తూ విద్యార్థులు చదువుకు తోడ్పడేందుకు సర్వ కృషి చేయాలని గవర్నరు చెప్పారు.

పేద విద్యార్థులకు పాత్యపుస్తకాలను సమకూర్చుటకు గ్రంథాలయం ఏర్పాటుచేసినందుకు గవర్నరు నైజాం ధర్మనిధిని, హైదరాబాద్ రోటరీ క్లబ్‌ను అభినందించారు.

"భారతదేశ చరిత్రలో నేడు రాత్రిత్రాత్మకమైన సమయం బలవంతముగా యుద్ధము వచ్చి పడింది. దానిని ఎదుర్కొనుటకు మనము తయారు కావలసివుంది. కష్టించి కలసి మెలసి పనిచేసి భవిష్యత్‌ను ఎదుర్కొనవలసి వుంది. దేశ సమైక్యత, అభివృద్ధి మన ప్రధాన లక్ష్యంగా వుండాలి" అని గవర్నరు జనరల్ శ్రీ నగేశ్ అన్నారు.

నైజాం ధర్మనిధి వారు ఇచ్చిన రు 2 లక్షల విరాళముతో పిరుదు ఈ గ్రంథాలయమును ప్రారంభించారు. రు 1½ లక్షలతో ఇంతవరకు 11 వేల పుస్తకాలను కొన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలోని 35 కళాశాలల్లో గ్రంథాలయం బుక్ బ్యాంకులను ఏర్పాటు చేసింది.

శైవమహాపీఠం వుత్సవం

హైదరాబాద్, జనవరి 15: విశాల హైద్రాబాద్‌లోని శైవమహాపీఠము 13 వ తేదీన కవాడిగూడా శంకరానందబాగ్‌లో వుత్సవము జరుపుకున్నారు. ప్రార్థనానంతరము శ్రీ ఇమటూరి చెల్లయ్య పీఠకవితో, భగవద్గీతపై శ్రీ ఎస్. సుబ్బారావు ఉపన్యాసము జరిగింది.

చివరికి పీఠము కార్యదర్శి శ్రీ చాగంటి శంకరశాస్త్రి శ్రీముతులు మల్లంపల్లి సోమశేఖరశర్మ, మల్లవల్లి భైరవప్రసాదరావు గార్ల మరణమునకు సంతాపము తెలుపుతూ తెచ్చిన తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించబడినవి.

కూచిభొట్ల ప్రభాకర శాస్త్రి కవితాగోష్ఠి

హైదరాబాద్, జనవరి 16. శ్రీ కూచిభొట్ల (ప్రభాకరశాస్త్రి) లింగంపల్లి ఆయుర్వేద కళాశాలలోనే కవితాగోష్ఠి జరిపారు. గీతగోవిందము, అల్లూరి సీతారామరాజు, దుర్గా సప్తశతి, నీలాంబరి సప్తశతి, పార్వతీపరిణయము మున్నగు రచనలను చదివి వివరించారు. సమావేశానికి అధ్యక్షతవహించిన ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య శ్రీ ప్రభాకరశాస్త్రికి, అమందర్ల రామమూర్తి బహూకరించిన కాశ్మీరు పట్టు శాలువను అందజేశారు. శ్రీ పంచాగ్నుల సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ వేదాల రామానుజస్వామి శ్రీ అనుముల రామనాథ శాస్త్రి ప్రభృతులు శ్రీ ప్రభాకరశాస్త్రి పాండిత్యాన్ని, కవిత్వాన్ని ప్రశంసించారు.

జాతీయ రక్షణ నిధి

ఆంధ్రనుండి రు 1 కోటి 65 లక్షలు

హైదరాబాద్, జనవరి 16 జాతీయ రక్షణనిధికి ఆంధ్రప్రదేశ్‌నుండి ఇంతవరకు రు 1 కోటి 65 లక్షలు వసూలు అయినట్లు అధికార ప్రతినిధి ద్వారా తెలుస్తున్నది. బంగారంలో విరాళాలు 52,000 గ్రాములు వుంది.

ఇదిగాక రు 72 లక్షలు రక్షణబాండ్లు, రక్షణ సర్టిఫికెట్లలో మదుపు పెట్టబడింది. బంగారం బాండ్లలో 1,92,500 గ్రాములు వుంచబడింది.

ఒకపోలీసు జవాన్ కొడుకు జాతీయ రక్షణనిధికి అందజేయవలసిందిగా కోరుతూ శ్రీమతి ఎ. కె. కె. వంబియార్‌కు ఒక రూపాయి పంపించాడు.

జడ్. ఎ. ఖాన్ అనే బాలుడు భోజనానికి తండ్రి ఇచ్చిన డబ్బులో రోజుకు 2 నయాపైసలు మిగిల్చి జాతీయ రక్షణనిధికిస్తున్నాడు.

రక్షణనిధి క్రింద దానము చేయబడిన "షేక్‌స్పియర్స్ మెన్ అండ్ వుమన్" అనే పుస్తకమును తాండూరులో వేలంవేయగా రు 125 కు లభించింది. గ్రంథకర్త శ్రీ కె. లక్ష్మీకాంత మోహన్ ఆ పుస్తకమును దానము చేశారు. సమితి అధ్యక్షుడు శ్రీ కానిక్ రావు వేలంలో దానిని కొన్నారు. ప్రణాళికల మంత్రి డా॥ చెన్నారెడ్డి వేలం చేశారు.

గజ్వేల్‌లో రు 40 వేలు వసూలు

రెవిన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి 15 వ తేదీన గజ్వేలు వెళ్లినప్పుడు వారికి రు 40 వేలు, 825 గ్రాముల బంగారం రక్షణనిధికి సమర్పించబడింది.

ఈ సందర్భమున మాట్లాడుతూ కష్టపడి పనిచేసి ఎక్కువగా పండించాలని ప్రజలకు రెవిన్యూమంత్రి విజ్ఞప్తి చేశారు.

వారికివేసినదండమువేలంవేయగారు 1116లు వచ్చాయి. జిల్లా కలెక్టరు శ్రీ సి. యస్. శాస్త్రి, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ బాగారెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లక్ష్మారెడ్డి మాట్లాడారు.

సిద్దిపేటలో మంత్రికి రు 57 వేలు, 300 గ్రాముల బంగారము రక్షణనిధికిస్తారు.

ఉధారముగా విరాళాలు ఇచ్చినందుకు మంత్రి మెదకుజిల్లా వాసులను అభినందించారు. మంత్రికి మేన దండను వేలంవేయగా రు 501 లు వచ్చాయి.

ఇవాళ ఉదయం హాస్పిటల్‌సెంటర్‌లో కొత్తగా పుట్టిన బిడ్డశవము కనిపించింది. సెకాబాద్ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ మనోహర్‌కిషన్ వెళ్లి శిశువాన్ని బయటకు తీయించి పంజాగుట్టా కు తోడ్పడ్డారు.

సువర్ణనియంత్రణ నిబంధనలకు స్వర్ణకారుల అసమ్మతి

నెల్లూరులో 3 వేల మందికి నిరుద్యోగం

హైదరాబాద్, జనవరి 16:

ప్రభుత్వం జారీచేసిన సువర్ణనియంత్రణ నిబంధనలు ఫలితంగా తమ పనులు పూర్తిగా బంద్ అయి నిరుద్యోగ మధికమవుతుందని రాష్ట్రములోని స్వర్ణకారులు ఆందోళన చెందుతున్నారు. నిబంధనలపట్ల పలుచోట్ల అసమ్మతిని ప్రకటిస్తున్నారు.

ప్రభుత్వం జారీచేసిన సువర్ణ నియంత్రణ నిబంధనలు అసమ్మతిని తెలియజేస్తూ నేల పాలెం స్వర్ణకారుల సంఘంవారు బొంబాయిలోని బంగారు కంట్రోలు బోర్డువారికి తంతి నిచ్చారు. 14 కారెట్ల బంగారంతో ఆభరణములు చేయుటం సాధ్యంకాదని, రు 100 ఆ ఫీజు చెల్లించి లైసెన్సులు పొందవలెనని చెప్పడం ఆభరణ సాధ్యము కాదని, దీని మూలంగా బంగారు నగలకు సంబంధించిన చేతినగులు పూర్తిగా ఆగిపోయి నిరుద్యోగ మధికమవుతుందని వీరు బంగారు కంట్రోలు బోర్డువారికి తెలియజేశారు.

నెల్లూరు ఆంధ్రపత్రిక విలేఖరి యిలా వ్రాస్తున్నారు: బంగారు కంట్రోలు నిబంధనల అమలు ఫలితంగా నెల్లూరు పట్టణంలో గత 6 రోజులుగా 3 వేలమంది స్వర్ణకారులకు పనులులేకుండా పోయాయి. నిరుద్యోగులుగా వున్నారు. కొన్ని తరాలుగా బంగారు పనులుచేస్తున్న కుటుంబాల తాలూకు 400 మంది స్వర్ణకారులకు, లైసెన్సులు లేనందున వృత్తిపోతుందని కూడా తెలిసింది.

మేమి బంగారంతోకన్నా, రాగికలిసినబంగారం 14 కారెట్లతో నగలుచేయడం కష్టమని, గడుక అందుకు ప్రత్యేకమైన పనిముట్లు అవసరమని కొందరు స్వర్ణకారులు భావిస్తున్నారు. బంగారునగణ, బంగారు వ్యాపారము పూర్తిగా నిలిచిపోయింది: అందుచేత బంగారుధర సూచనే లేదు. కాని చాటుమాటున పాత బంగారం 8 గ్రాములు రు 115 లు చెబుతున్నారు. 20-24 కారెట్లతూకంగల అపరంజి బంగారం నగలకు నుంచి గిరాకీ వుంది.

పెద్దపల్లిలో వాగనుల కొరత

అధికార్లకు వర్తకుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16: కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో వర్తకుల ఎగుమతులకు తగినన్ని రైల్వే వాగనులు లభించడములేదని వర్తకులు కొందరు రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేసుకున్నారు. హెచ్చువాగనులు సరఫరాచేసి పనుకు ఎగుమతులకు వీలుగా తోడ్పడాలని లేకపోతే వర్తకము దెబ్బతింటుందని తెలుపుతున్నారు.

రోడ్డురవాణా కార్పరేషన్ వారు నడుపుతున్న బస్సులలో గూడా రద్దీ ఎక్కువగా వున్నదని, హెచ్చుబస్సులు వేసి సకాలానికి ప్రయాణీకులకు బస్సులు నడిపించాలని అక్కడి ప్రజలు రోడ్డు రవాణా కార్పరేషన్ అధికార్లను కోరుతున్నారు.

గాలిపటాలు ఎగురవేసిన 29 మంది నిర్బంధం

హైదరాబాద్, జనవరి 16: సంక్రాంతి నాడు రోడ్లమీద గాలిపటాలకు ఎగురవేసి నందుకుగాను చార్మినార్ డివిజన్ పోలీసులు 29 మందిని అరెస్టుచేశారు. వారిపై నగర పోలీసు చట్టము శక్షన్ 66 (1) క్రింద నేరారోపణ చేస్తున్నారు.

విరాళా లివ్వడానికి దనికుల, వ్యాపారస్థుల అనిష్టము

ముఖ్యమంత్రి అవమానకరంగా మాట్లాడడమే కారణమని వైశ్యసంఘాధ్యక్షుని ప్రకటన

స్వకీయ విలేఖరి

వరంగల్, జనవరి 15: వ్యాపారస్థులను, ధనికులను గూర్చి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అవమానకరంగా మాట్లాడినందున, వారిలో చాలామంది దేశరక్షణ నిధికి ఉదారంగా విరాళా లివ్వడానికి అనిష్టంగా వున్నారని వరంగల్ వైశ్యసంఘాధ్యక్షులు శ్రీ చందా కాంతయ్య మొన్న యిక్కడ ప్రకటించారు.

వాణిజ్యమండలి సభ్యుల సమావేశంలో రెవిన్యూమంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి దేశరక్షణనిధి విషయమై ప్రసంగించిన తరువాత శ్రీ చందా కాంతయ్య మాట్లాడుతూ "గత మాసం ముఖ్యమంత్రి యిక్కడికి వచ్చినప్పుడు ధనికులు ఇచ్చే రు 50 లక్షలు పేదవాడు ఇచ్చే ఒక్క నయా పైసకు సమానంగా పరిగణించబడలజాదు. 'మాటలచాత భూపతులు మన్నమి చేసి పురంబులిత్తురు!" అన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షతవహించిన శ్రీ పి. ఉమారెడ్డి ప్రజారక్షణసంఘం తరఫున దేశరక్షణనిధికిగాను రు 13975-1 న. పైలు రిపిన్యూమంత్రికి సమర్పించారు. వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ సిద్ధంశెట్టి రామనాథం మంత్రికి పేసిన పూలమాలను రు 1116లకు కొన్నారు. మరొక పూలమాలను శ్రీ తోటపల్లి రెడ్డి రు 116 లకు కొన్నారు. శ్రీ పంగల సాంబశివరావు బంగారు ఉంగరాన్ని ఇచ్చారు. శ్రీ ఉమారెడ్డి, కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారిగార్లు కూడా ప్రసంగించారు.

భారత్‌తో మంతనాలపై చైనా వైఖరిలో మార్పు?

పెకింగ్‌పత్రిక విపరీత వ్యాఖ్యానం

పెకింగ్, జనవరి 16: ఢిల్లీలో గడచిన కొలది రోజులలో జరిగిన సంఘటనల తర్వాత భారతదేశంతో సరిహద్దు తగాదాపై సంప్రతింపుల సందర్భంలో 'ఆశాభావానికి ఆస్కారం' అగుపించటం లేదని 'తాకుంగ్ పావ్' అనే చైనాపత్రిక వ్యాఖ్యానించింది,

భారత ప్రధాని నెహ్రూతో కొలంబో సమావేశ ప్రతిపత్తుల సంప్రతింపుల అనంతరం ఆదివారంనాడు జారీ అయిన ప్రకటనపై వ్యాఖ్యానంచేసింది. ఈ ఒక్కపత్రికే, 'భారత ప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలపై నిర్దిష్ట వైఖరి చూపజాలక పోయింది. పైగా ఆందోళన మాత్రమే కలిగించే విధంగా వాటిపై వ్యాఖ్యానించింది. ఏ పరిష్కారమైనా, సంభాషణలు సైతం ఒక్క భారత దేశపు గౌరవ ప్రతిష్ఠలను కాపాడేటట్టేగానే వుండాలని ఆదేశం పట్టుపట్టటం గమనించదగినది. ఇటువంటప్పుడు పరిష్కారం సాధించటం సంగతి అటుంచి, సంప్రతింపులు ప్రారంభం కావటం మటుకు ఎట్లా? అని ఆ పత్రిక వ్రాసింది.

కమ్యూనిస్టుపార్టీకి చెందిన పీపుల్స్ డెయిలీ సహా మిగతా పత్రికలన్నీ ఢిల్లీ ప్రకటన వృత్తాంతాన్ని వ్యాఖ్యానం ఏ మీ లేకుండా సంగ్రహంగా లోపలిపేజీలో ప్రచురించాయి.

'తాకుంగ్ పావ్' సంపాదకీయం, కొలంబో ప్రతిపాదనలపట్ల చైనా వాయకుల అభిప్రాయం గురించి ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు లోగడ వెల్లడించిన అభిప్రాయాలను ధ్రువపరచినట్లు కనిపిస్తోంది.

పోయినవారం పెకింగ్‌లో జారీఅయిన చైనా శ్రీలంక సమష్టి ప్రకటనలోని 'నిర్దిష్ట వైఖరికి అర్థం చైనా నాయకులు కొలంబో ప్రతిపాదనలను పూర్తిగాగానీ, లేదా కనీసం అంగీకరించినట్లు కాదనీ, చైనా 'ప్రతికూల వైఖరి' చూపలేదనే అమాయక భావం సరిగా అభిజ్ఞవర్గాలవారు అప్పట్లో వెల్లడించి వున్నారు.

చైనా తనతుది అభిప్రాయాన్ని, భారత దేశపువైఖరి తెలిసిన తర్వాత వెల్లడించదలచుకున్నదని కూడా వారు అని వున్నారు.

ఈ వారం ఢిల్లీనుంచి జారీ అయిన ప్రకటనకూ, గతవారం శ్రీలంక ప్రధానిచే చేయించి చౌఎన్‌లై పెకింగ్‌నుంచి జారీచేసిన ప్రకటనకూ, ఎంతో తారతమ్యం వున్నదని సిలోన్ టైమ్స్ పత్రిక నేడు సంపాదకీయం వ్రాసింది.

ఢిల్లీ ప్రకటన వాస్తవాంశాలతో హుందాగా వుంది. అనవసర ఆర్భాటమూ, అతిశయోక్తులూ అందులో లేవు: ప్రచారంకోసం ఉద్దేశించిన పదాడంబరత ఆసలేలేదు. యుద్ధ విరమణ శాంతియుత పరిష్కారం సందర్భంలో చైనా చిత్తశుద్ధిని మాదిస్తున్నదని శ్రీమతి సిరిమావో పెకింగ్ ప్రకటనలో చైనాకు ఒక 'యోగ్యతాపత్రం' ఇచ్చివేశారు' భారతదేశం ఆటుపంటిదనని కోరనేలేదు. పెకింగ్ ప్రకటనలో మాదిరిగా ఢిల్లీ ప్రకటనలో 'ప్రచ్ఛన్న యుద్ధ ప్రగల్భాలు' కూడా లేవు. అని ఆపత్రిక వ్రాసింది.

ఊపిరి తిరగనీయకుండా బాధించే పొడి

దగ్గుకు

త్వరితమైన, నిశ్చయమైన గృహస్థ నివారణి

Alembic గ్లైకోడిన్ టెర్పేన్ సిరప్

GTV-739R

2 ఇయారం

ఇరుగు పొరుగు

వాడర్లీ

పూర్తిగా సమ్మదగిన జనతా

ఆనేక రకరకాల టార్చీలు కలవు... కాని, మన్నుతలోనేమి, ఆకారంలోనేమి అన్నింటిని మించిన జనతాకు సాటిరాగలవి లేవు. దేశరక్షణ శాఖకు చెందిన అన్ని కాంటీనులలోను పెద్ద రుకాణాలలోను లభ్యం కాగలవు.

JANTA TORCH

గిరి ప్లాస్టిక్ లైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అలహాబాద్-1

రీజనల్ డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు ఈస్టర్న్ ఏజెన్సీస్, 49, బందర్‌వీధి, మద్రాసు-1

అతి గిరాకీ ఉన్న టైరు



దేశమంతటా ట్రక్కులు మరియు బస్సులు ఉన్నవారు డన్‌లప్ టైర్లు కావాలని విపరీతంగా అడుగుతున్నారు. అవి ఎటువంటి పరిస్థితులలో పనిచేసినా అతి శక్తివంతంగా, నమ్మకంగా, లాభంగా ఉంటాయని బుజువు చేసుకొన్నాయి. అవసరంగా బలం ఉన్న కేసింగు – ప్రతి టైయకు హెచ్చు రీఫిడేలు – ప్రతి మైలుకు తక్కువ ఖర్చు.

డన్‌లప్ ట్రక్కు మరియు బస్సు టైరులు ప్రతి మైలుకు తక్కువ ఖర్చు

డన్‌లప్

ఉత్పత్తిలో ఇండియాలో ఎక్కువ అనుభవం కలిగి వున్నది.

బొల్లి అసగా (తెల్లమచ్చలు)
నివారణకు ఆయుర్వేద చికిత్స. సం॥ పుస్తకం కేట్లాగుకు వ్రాయండి. లేక నేరులో సంప్రదించండి. ఆయుర్వేదవైద్య K.N. పండిత్. వీరరత్న ఫార్మసీ, Z-118, గ్రెయిన్ బజార్, సిటిమార్కెటు, బెంగుళూరు సిటి.

ఏలూరు మున్సిపల్ కౌన్సిల్
నోటిఫికేషన్
కవర్ నల్పేటు, నల్పేటు అల్యుమినా మరియు బ్లీచింగ్ పౌడరులను పూర్తి వివరాలతో మా సరఫరాచేయుటకు కొటేషన్లు కమిషనర్, ఏలూరు మునిసిపాలిటీ, ఏలూరు వారిచేత తేదీ 31-1-63 సా॥ 4 గంటలవరకు కోరబడుచున్నవి.
టి. ఎన్. భక్తినారాయణ,
మునిసిపల్ ఇంజనీరు మరియు కమిషనర్, ఏలూరు.

మదరాసు రేసులు
1962-63
(S.I.T.C. రేసింగు కూపు (పకారం)
ఆదివారం··· 20 జనవరి 63
ది ఎస్. ఐ. టి. సి. కప్
ది నర్ కస్తూర్ చంద్ డాగా మెమోరియల్ కప్
శనివారం ··· 26 జనవరి 63
ది ఇండియన్ రిపబ్లిక్ కప్

నేటి నుండి — సెలెక్ట్ (మద్రాసు)
(ఒక వారము మాత్రమే)
రోజూ 2-45, 6-15 & 9-45 గం.
జైరాజ్, చిత్ర, హీరాలాల్
టుస్ టుస్ నటించిన
కాలా సముందర్

బలిమెలడామ్ ప్రాజెక్టు
టెండరు నోటీసు
నెం. 57 — బలిమెల డామ్ సైటువద్ద వారియు పెంకులను సరఫరాచేయుటకు (కచ్చితం కవరుమీద (వాయవలెను) పాదాగితం మీద, అటుపైన పి. డబ్ల్యు. డి. నెం. కి-2 ఫారముపై (వాసి సంతకాలుగా సీలువేసిన టెండర్లు, వివిధ కంట్రాక్టర్లు మరియు తయారుచేయు వారి వర్క్ నుండియు తేది 31-1-63 మ॥ 3 గంటలవరకు కోరబడుచున్నది. వాటిని తేది 31-1-63 మ॥ 3-30 గంటలకు హాజరగు టెండరుదార్లు లేక వారి (పతినిధులుయెదుట తెరువబడును. పనియొక్క ఎస్టిమేటు విలువ రు. 20,000/-
స్పెసిఫికేషన్లు, (పత్యేక షరతులను డామ్ సైటువద్ద దిగువ సంతకపుదారుని ఆఫీసులో పనిచేయు దినములలో చూడవచ్చును.
బి. సేనాపతి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
రోడ్సు మరియు బిల్డింగ్సు డివిజను,
బలిమెలడామ్ ప్రాజెక్టు,
బలిమెలడామ్ సైటు కాలనీ,
పి. ఒ. మల్కంగిరి, కోరాపుట్ జిల్లా.

స్వామి వివేకానంద విశ్వమానవుడు

శతజయంతి ఉత్సవాల సందర్భంలో రామకృష్ణమఠం అధ్యక్షుని సందేశం

మద్రాసు, జనవరి 17: "తమలోనే దేవుడున్నాడని, మానవులంతా ఒకటేనని స్త్రీ పురుషులంతా తెలుసుకొనడం వల్ల మాత్రమే ఈ (ప్రపంచానికి శాంతి చేకూరుతుంది" అని రామకృష్ణమఠము, మిషన్ అధ్యక్షులు స్వామి మధ్వానంద తమ సందేశంలో పేర్కొన్నారు.

ఆయన తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు:

"చరిత్రాత్మకమైన, స్వామి వివేకానంద వార్షిక శతజయంతుత్సవ సందర్భమున, (ప్రకృతిమ దేశవాసులైన సోదర సోదరీమణులకు నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు.

స్వామి వివేకానంద ఐహిక జీవితము క్లుప్తమైనది. కాని శకకారకములైన ఆధ్యాత్మిక సత్యములలో నిబిడీకృతమైనది. స్వామి వివేకానంద అనుభవమునకు దెచ్చుకున్న ఆధ్యాత్మిక సత్యాలు (ప్రకృతిమ దేశాలలో బహుళ వ్యాప్తిని పొందాయి. దక్షిణేశ్వరంలో గురువులైన శ్రీ రామకృష్ణుని పాదాలవద్ద కూర్చుని, మనిషిలోనే దేవుడున్నాడని తెలుసుకొనడంద్వారా 'సర్వ సాధారణత్వ' భావమును స్వామి వివేకానంద గ్రహించారు. ఆయన భారత్‌లో జన్మించినప్పటికి (ప్రపంచాన్ని కంతటికి చెందినవారు.

తమలోనే దేవుడున్నాడని, మానవులంతా ఒకటేనని తెలుసుకునేట్లుగా స్త్రీ పురుషులను జాగృతులను చేయడానికే స్వామివివేకానంద (ప్రకృతిమ దేశాలలో పర్యటించారు. స్త్రీ పురుషుల యీ విషయాన్ని గ్రహించడంవల్ల మాత్రమే, ద్వేషకలహాలతో సంక్షుభితమైన యీ (ప్రపంచానికి శాంతి చేకూరుతుంది. "మనము దేవుని సేవకులము. ఆమాయకులైనవారిచే దేవుడు 'మనిషి'గా పిలువబడుతున్నాడు. సాంఘిక, రాజకీయ లేక ఆధ్యాత్మిక సంక్షేమానికి ఒక్కటే (ప్రతిపదికవున్నది. అదేమంటే తాము, తన పొరుడు ఒకటేనని తెలుసుకోవడము. ఇది అన్ని దేశాలకు, (ప్రజలందరికీ వర్తించే సత్యము." అని వివేకానంద (ప్రవచనము. స్వామి వివేకానంద ఇచ్చిన సమగ్ర సందేశములో మనిజ్ఞానశక్తులు, హేతువిశ్వాసాలు, లౌకిక అలౌకికములు, (ప్రాణిజాతుసత్వాలు, (ప్రకృతిమదేశాలు సమైక్యము చేయబడినవి. ఆ సమైక్యత మూర్తీభవించిన (ప్రతినిధి ఆయనే.

కష్టించి పనిచేయవలసిందని, కష్టించి పనిచేయడంపైనే భారత భవిష్యత్ ఆధారపడివున్నదని, క్షుద్రమైన ఈర్ష్యాద్వేషాలను వదలుకొని (ప్రాణిజాలమునుండి వుంటున్న "విశ్వత్వంలో ఏకత్వపు" ఆదర్శాన్ని అవలంబించవలసిందిగా తన దేశవాసులకు స్వామి వివేకానంద చాటిచెప్పారు. ఈ సిద్ధాంత (ప్రాతిపదికపైనే దేశాన్ని గొప్పదేశంగా నిర్మించాలని, అందుకు బలప్రయోగం పనికి రాదని సలహాయిచ్చారు. గతంలో దేశ భాగ్యాన్ని సూక్ష్మంగా గమనించి, మాతృభూమి భవిష్యత్‌లో సిద్ధాసముంచమని దేవాసులను కోరారు. భారత భవిష్యత్‌ను మేల్కొనిన స్వామి వివేకానంద యిలా అన్నారు: "మన దివ్యమైన విధిని నిర్వర్తించేందుకు నామాతృభూమి— భారత్ గంభీరంగా పురోగమిస్తుంది. భారత్ ఎప్పుడూ నిద్రాణావస్థలో లేదు. ఈ విధి నిర్వహణలో భారత్‌ను బాధ్యాక్తులేవీ ఆపలేవు. భారతప్రజలు ఆత్మవిశ్వాసముతో, మజ్జుతనము వదలుకొని భారత భవిష్య నిర్మాణానికి కష్టించి కృషిచేయాలి. ఆత్మ విశ్వాసము కల్గివుండండి. లేకపోతే మీకు మోక్షములేదు. మనకవసరమైంది ఆత్మవిశ్వాసము, పటిష్ఠంగా వుండటము. నిద్రాణమై వున్న ఆత్మను మేల్కొలిపి, ఆ ఆత్మ ఎలా మేల్కొనేది గమనించండి. శక్తి వస్తుంది, తేజస్సువస్తుంది, అంతేగాదు (ప్రశస్తమైన (ప్రతిదీ వస్తుంది. త్యాగంచేయకుండా ఘనకార్యమేదీ చేయబడజాలదు. సుఖ సౌఖ్యాలు, పేరుప్రతిష్టలు, తుదకు జీవితాలుకూడా త్యజించండి. ఇప్పుడు మన దేశానికి కావలసినది ఇనుపకండరాలు, ఉక్కు నరాలు, దృఢనిశ్చయాలు గల్గినమనుషులు. నేను భారతీయుణ్ని, (ప్రతిభారతీయుడు నా నా సోదరుడు. భారతశ్రేయస్సే నాశ్రేయస్సుబట్టి అని చెప్పుకోండి. 'గౌరీపతి, విశ్వజన నన్ను మానవునిగాచేయి' అని రాత్రింబగళ్లు (ప్రార్థించండి."

బలము, విశ్వాసము, సుస్థిరత, శక్తి సంపన్నమైన యీ సందేశము (ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో ఏంతేని అవసరము. భారత్‌ను మేల్కొలిపిన, (ప్రకృతిమ దేశాలను సమైక్యపరచిన స్వామి వివేకానంద ఆత్మ "ఆత్మనో మోక్షార్థం జగద్ధితాయచ" అన్న నీతివాక్యానుసారము జీవించేందుకు, కృషిచేసేందుకు మనలనందరిని ప్రేరేపించుగాక.

క్రీడారంగం:

ఉస్మానియాకు టెన్నిస్ టైటిల్

హైదరాబాద్, జనవరి 16: ఉస్మానియా మొట్టమొదటిసారి అఖిలభారత అంతర్విశ్వ విద్యాలయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. మిశ్రశోదరుల (ప్రతిభావిశేషం ఈ ఖ్యాతి నార్జించిపెట్టింది.

నేడిక్కడ జరిగిన కట్టు కడపటి పోటీలో దక్షిణ మండలం విజేతలైన ఉస్మానియా, ఉత్తరమండలం విజేతలైన ఢిల్లీని 3-0 హ్యూచీలతో ఓడించి నేపింది.

ఫలితముల వివరం (మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు).

శివప్రకాష్ మిశ్రా (ఉస్మానియా): జగదీశ్ మినోత్ర (ఢిల్లీ) 6-0,6-1.

శివశంకర్ మిశ్రా (శివప్రకాశ్ తమ్ముడు) (ఉస్మానియా) గోపాల్ బెనర్జీ (ఢిల్లీ) 6-2, 6-2,

మిశ్రా సోదరులు (ఉస్మానియా): జి. బెనర్జీ, పి. బెనర్జీ 6-2, 7-5 (బెనర్జీ తుభయులూ అన్నదమ్ములు కావడం గమనార్హం.)

పైనలులో ఇంకా రెండు సింగిల్స్ మ్యాచీలు జరుగవలసి వున్నాయి. అయితే వాటి ఫలితం ఎలా వున్నా ఐదింటితో మూడు మ్యాచీలను ఉస్మానియా తీసుకొన్నందున విజయం ఉస్మానియాదే అయిపోయింది.

పూర్వపు భారత ఛాంపియన్ గౌస్‌మహమ్మద్ కుమారుడు మహమ్మద్ గౌస్‌ఖాన్, ఎస్. పి. మిశ్రా మిగిలిన రెండు సింగిల్స్ మ్యాచీలో పాల్గొంటారు.

నిరుడు అఖిలభారత ఛాంపియన్‌షిప్‌ను సాధించిన మద్రాసును దక్షిణమండలం పైనలులోనే ఉస్మానియా ఓడించిన విషయం పాఠకులకు విదితమే.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, జనవరి 19

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమవివరణ 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-15 నేటివిశేషం 7-20 సంగీతశిక్షణ 7-30 దేశభక్తిపాటలు 7-45 భక్తి సంగీత్ 8-15 హిం. వా. 8-30 విజయవాడ ఎకె 9-00 వార్తాసంగ్రహం 9-05 (ప్రసారసమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం (సంగం 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే) 2-00 బిఎకె 2-10 ఉ. వా. 2-20 బి ఎకె 2-30 (ప్రసార సమాప్తి.

3-30 బాలానందము పిల్లల కార్యక్రమము 4-00 (ప్రసారసమాప్తి.

సా॥ 6 స్థానిక (ప్రకటనలు 6-05 (పాం. వా. 6-20 నవరస్‌మాగజైన్ కార్యక్రమము 7-15 గీత్, ఘజల్ 7-30 ఉ. వా. 7-45 బెయిన్‌ట్రస్టు 8-00 (ఉర్దూ) 8-15 ఆంగ్ల (ప్రసంగం 8-30 రేడియో వార్తావళి 8-40 విరామ సంగీతము 8-45 చెప్పుకోదగ్గ వార్తలు 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఢిల్లీనుండి రిలే 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-05 (ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)
(89.42 మీటర్లు.)

ఉ॥ 6-30 ఎ ఎకె, 7-45 (ప్రసార సమాప్తి.

8-00 ఎ ఎకె, 9-05 (ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఎ ఎకె, 12-10 కుప్పస్వామి వయోలిన్, 12-30 ఎ ఎకె, 2-00 వాతావరణ సూచన, 2-30 (ప్రసార సమాప్తి.

3-30 ఎ ఎకె, 4-00 (ప్రసారసమాప్తి.

సా॥ 6-00 ఎ ఎకె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 (ప్రసంగము విజయవాడనుండి రిలే) 7-45 ఎ ఎకె, 8-00 లయచిత్రం, 8-15 ఎ ఎకె, 11-05 (ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 (ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందము 8-15 హిం. వా. 8-30 విద్యార్థి సుబ్రహ్మణ్యం పిళ్లై 9 వార్తా సంగ్రహం 9-05 (ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రీగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు (ప్రసంగం 12-10 గీతమంజరి 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే) 1 వనితావాణి స్త్రీల కార్యక్రమం 1-30 విశ్వవిద్యాలయాలకు సాహిత్య విమర్శ 2 వాతావరణ సూచన పిల్లల కార్యక్రమం 3 (ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక (ప్రకటనలు 6-05 (పాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 (ప్రసంగము 7-40 విరామ సంగీతం 7-45 అభిజ్ఞుల అభిప్రాయాలు 8 ఫిల్మ్ సంగీతం 8-15 ఉభయకుశలోపరి-రోతల ఉత్తరాలకు జవాబులు 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 విరామ సంగీతం 8-45 హైదరాబాద్ ఎకె 8-55 నేటి ముఖ్యాంశాలపై చర్చ 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11-05 (ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రాడల్‌గల్ 7 అరుల్‌వాక్కు సుతగ్రంథపఠనం 7-05 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 ఉ. వా. 7-30 తేయిది కురిప్పగల్ 7-35 టి. రుక్మిణి 8 మధురగీతం 8-15 (ప్రసారసమాప్తి.

మ॥ 1 కదంబం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన 2 ఉ. వా. 2-10 పదాలు యుగళం నిండు విద్వాంసులు 2-30 జాన్సన్ రంగనాథన్ 3 (ప్రసారసమాప్తి.

సా॥ 5-30 కె. వి. లక్ష్మి 6-05 (పాంతియు తెయిదిగల్ 6-20 (గామస్థులకు తిరుచ్చినుండి రిలే 7-15 ఉ. వా. 7-30 సులోచనాపట్టాభిరామన్ 8-30 రేడియో వార్తలు 8-40 విరామసంగీతం 9 విద్వాంసులు 9 విద్యార్థి సుబ్రహ్మణ్యశాస్త్రి 9-15 మధురగీతం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11 (ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)
(211.3. 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ ఎకె 7-15 సుప్రభాతం సంస్కృత కార్యక్రమం 7 30 ఎ ఎకె 3-15 (ప్రసారసమాప్తి.

మ॥ 1-00 ఎ ఎకె 1-40 గీతమంజరి 2-00 (ప్రసారసమాప్తి. 3-00 పిల్లల కార్యక్రమం 3-40 నుట్టుకుచిమల్ పిల్లల కార్యక్రమము 4-30 (ప్రసారసమాప్తి.

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 6-05 ఎ ఎకె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమవివరణ 6-35 వి. ఎస్. గణపతి వేణువు 7-15 సంగీతమాల 7-80 ఫర్ అను హిందీ నాటికకు తమిళం 6-00 ఎ ఎకె 8-30 మన్నార్‌గుడి ఆర్. సాంబశివన్ 8-55 నేటిముఖ్యాంశాలు 9-15 (ఢిల్లీనుండిరిలే) 9-30 ఆంగ్ల (ప్రసంగం 9 45 పాశ్చాత్య సంగీతం 11-05 (ప్రసార సమాప్తి.

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200 రూ॥, 50 శాతం పై 1 రూ॥ లెక్క 2 రూ॥ వడ్డీతో (మరోజు, రెండు నెలలు లోగా తిరిగి చెల్లించు నిబంధనపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.
SUJATA (Pri) LTD.,
(40), Qutab Road Delhi.







MEI
H.T. & L.T.
SWITCHGEAR
&
A.C.MOTOR CONTROL GEAR
for performance and dependability
Made in India by :
THE MYSORE ELECTRICAL INDUSTRIES LTD.
Bangalore 21.



Sales & Service :
IAEC
I.A.E.C (MADRAS) PRIVATE LTD. Mount Road, Madras 2.
I.A.E.C. (HYDERABAD) PRIVATE LTD. Barman Buildings, Gunfoundry, Hyderabad.
Associated Offices at: BOMBAY . DELHI . CALCUTTA . BANGALORE

మీ ముక్కు తాకేందుకు
మీ తల చుట్టూ
చేతిని పోనిస్తారా?

కానీ చాలామంది అదే చేస్తారు! వారి కంటి ముందే సినలైన విడిభాగాలు వుండేటప్పుడు, నాశిరకముల విడిభాగాలు కొనేందుకు వెళ్లే వారివలెనే వీరు చేస్తారు!

జ్ఞాపకముంచుకోండి! ఎక్కువ కాలం పని చేసేందుకు, దిట్టమైన పనికి, పొదుపునకు — నిజంగా సొమ్ము మిగిల్చే పెర్కిన్స్ ఇంజన్స్ (రిజిస్టర్డ్) కు సినలైన సింప్సన్‌వారి విడిభాగాలు బిగించినయెడల మీకు యెప్పుడూ తప్పక లాభం వుంటుంది!

For Perkins Engines (REGD)
Simplon's
Genuine Spare Parts

Simplon & Co. Ltd

హెడ్ ఆఫీస్ & వర్క్స్: 202/203, మౌంట్ రోడ్, మద్రాసు-2.
బ్రాంచీలు: బెంగుళూరు - ఉదకమండలం - తిరుచిరాపల్లి - సికిందరాబాద్

టెండరు నోటీసు

నెం. 52:— దిగువ తెలిపిన పనులకు నిర్ణీత ఫారములలో సీలువేయబడిన టెండర్లు 'ఏ' మరియు అంతకు పైతరగతికి చెందిన రిజిస్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి 4-2-63 తేదీ మ॥ 3-00 గంటల వరకు కోరబడుచున్నవి. ఈ నిర్ణీత ఫారములకై పైట్టు ఒకటికి రు. 5/-లను పి.డబ్ల్యు. ఫారము నెం. ఎఫ్. 2 మీద చెల్లించి దిగువ సంతకపుదారుని ఆఫీసు నుండి పొందవచ్చును. టెండర్లను తేదీ 4-2-63 మ॥ 3-30 గంటలకు హాజరగు టెండరుదార్లు లేక వారి (ప్రతినిధుల సమక్షమున తెరువబడును. వర్కు ఆర్డరు జారీచేసిన తేదీనుండి 2 నెలలోగా అన్ని అయిటముల పనులను పూర్తిచేయవలయును.

టెండర్ పేరు	పని పేరు	ఎస్టిమేటు విలువ
టెండర్ నెం. 1.	చింతుల్లి సీలేరు రోడ్డునుండి బలిమెల డాం సైటువరకు లింక్ రోడ్ నిర్మాణము (మట్టి పని సోలింగు మాత్రము) R.D. 00 నుండి 10,000 వరకు	రు. 50,000/-
టెండర్ నెం. 2.	-do- -do- (R.D. 10000 నుండి 20000 వరకు)	50,000/-
టెండర్ నెం. 3.	-do- -do- (R.D. 20000 నుండి 30000 వరకు)	50,000/-
టెండర్ నెం. 4.	-do- -do- (R.D. 30000 నుండి 40000 వరకు)	50,000/-
టెండర్ నెం. 5.	-do- -do- (R.D. 40000 నుండి 52800 వరకు)	50,000/-

టెండరు చేసిన సొమ్ములో 1% అనగా రు. 500/-లను ఎర్నెస్టు సొమ్ముగూపేణా టెండరుతోపాటు జతపర్చవలెను. ఈ సొమ్ము ఎస్.ఎస్.పి. రూపములో దిగువ సంతకపుదారుని పేర బాంకట్టులో ఉండవలెను.

ఈ పనులకు సంబంధించిన ప్లాను, స్పెసిఫికేషన్, (ప్రత్యేక షరతులు చూడగోరువారు టెండరుతోపాటు జతపర్చవలెను. ఈ సొమ్ము ఎస్.ఎస్.పి. రూపములో దిగువ సంతకపుదారుని ఆఫీసులో పనిచేయు దినములలో మూడవచ్చును.

ఈ క్రింది సంతకముదారు ఆఫీసులో పనిదినములలో ఉ॥ 10-30 గంటలనుండి సా॥ 4-30 గంటలవరకు చూడవచ్చును.

టెండర్లు అందుకొనుటకు నిర్ణయించిన తేదీలో టెండరు కాగితములు అమ్మబడవు.

పి. కారణములు తెలుపకనే, యే టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని నిరాకరించే హక్కు రిజర్వు చేసికొనబడి యున్నది.

బలిమెలడాం (ప్రాజెక్టు, డాం సైట్ కాలనీ, మల్కంగిరి పి. ఒ., కోరాపుట్.
బి. సేనాపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రోడ్స్ & బిల్డింగ్స్ డివిజన్.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad
Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.

S-330